తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY


బహుబలి.2 ని పుష్ప.2 బీట్ చేస్తుందా..?

8 లో..

ఇదండీ..కబురు..



ఆయన అన్నది మనగురించి కాదు గొర్రెబావా. మరాఠీ గొర్రెల గురించి!

సంపుటి : 22 సంచిక : 338 | గురువారం నవంబర్ 14 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

# వదిలిపెట్టే ప్రసక్తే లేదు..

## ఎక్కడ దాక్కున్న పట్టుకొచ్చి జైల్లో వేస్తం

కబురు, హైదరాబాద్ నవంబర్ 13

కొడంగల్ నియోజకవర్గంలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై దాడి చేయడం అమానుషమని, అధికారం కోల్పోవడంతో ఫ్రస్టేషన్‌లో బీఆర్ఎస్ నేతలు ఇలాంటి దాడులను ప్రోత్సహిస్తున్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిని ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. దాడి చేసిన వారితో పాటు దాడికి ప్రోత్సహించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను, పాల్గొన్న వారిని విడిచిపెట్టమని.. అందరిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



2024, నవంబర్ 13వ తేదీన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కలెక్టర్, అధికారులపై దాడికి పాల్పడిన వారు కేటీఆర్ తో ఫోన్‌లో టచ్‌లోనే ఉన్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు చేయవచ్చని సూచించిన మంత్రి.. కలెక్టర్, అధికారులపై దాడులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని తప్పుబట్టారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు.ఇక ఫోన్ ట్యాపింగ్‌లో ఉన్నవాళ్లు జైలు ఊచలు లెక్క పెట్టాల్సిందే.. వారు ఎక్కడ దాక్కున్న రప్పించి జైలుకు పంపిస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ముగ్గురు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ పత్తి కొనుగోళ్లపై నెలకొన్న సందిగ్ధంపై నోరు మెదపడం లేదని.. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ కనీసం పత్తికి మద్దతు ధర గురించి మాట్లాడటం లేదని విమర్శించారు. నోరు తెరిస్తే మూసీ ప్రక్షాళను అడ్డుకుంటామని మాట్లాడుతున్నారు తప్ప రైతుల గురించి మాట్లాడటం లేదని మండిపడ్డారు.ధాన్యం కొనుగోలుకు సంబంధించి కొందరు రైస్ మిల్లర్ల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. రైతులను ఇబ్బందులు పెట్టేవారిపై చర్యలు తీసుకుంటామని.. రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని వార్నింగ్ ఇచ్చారు. వారం రోజులల్లోగా మొత్తం ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాంతంలో ఇప్పుడిప్పుడే రైతులు వరి కోతలు ప్రారంభించారని.. రైస్ మిల్లర్లతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# కాళోజీకకి సిఎం రేవంత్ నివాళి

## అసెంబ్లీలో నివాళి అర్పించిన విప్ నాయక్

కబురు, హైదరాబాద్ నవంబర్ 13

కాళోజి నారాయణరావు వర్ధంతిని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం పూలమాల వేసి నివాళు లర్పించారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో కాళోజి నారాయణరావు చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కాళోజీని స్మరించుకున్నారు. ఇదిలావుంటే అసెంబ్లీలో కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ తొలి పొద్దు కాళోజి నారాయణ రావు అన్నారు.తెలంగాణ వాడుక భాషలో రచనలు చేసి సాహిత్య రంగంలో విశేష కృషి చేశారన్నారు.తెలంగాణ భాషను,యాసను ఆదరించాలని చెప్పిన ఆయన కవితలు ఇప్పుడు మనకు ఆదర్శంగా మారాయన్నారు.పుట్టుక నీది,చావు నీది బ్రతుకంతా దేశానిదని చెప్పిన గొప్ప మహనీయుడు కాళోజి గారు అని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ తెలిపారు.





వివరాలు 2 లో..

## మరోమారు మహారాష్ట్ర ప్రచారంలో సిఎం రేవంత్

### ర్యాలీలు, కార్నర్ మీటింగ్‌లలో పాల్గొనే ఛాన్స్

కబురు, న్యూఢిల్లీ, నవంబర్ 13

రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో వున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోమారు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనబోతున్నారు. అక్కడ కాంగ్రెస్ కూటమికి ప్రచారం చేయనున్నారు. ఇప్పటికే ఓ మారు ప్రచయారం నిర్వహించారు. ఢిల్లీలోనే ఉన్న సిఎం బుధవారం రాత్రి మహారాష్ట్రకు చేరుకుంటారు. మంగళవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఆయన హస్తిన పర్యటనకు బయలుదేరారు. మంత్రివర్గ విస్తరణ, స్థానిక సంస్థల ఎన్నికలు, కుల గణన వంటి కీలక అంశాలపై కాంగ్రెస్ పెద్దలతో చర్చలు జరిగాయి. అనంతరం సీఎం రేవంత్ రాత్రి ఢిల్లీలోనే బస చేశారు. అనంరతం బుధవారం సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు బయలుదేరారు.



## ప్రజల తిరుగుబాటును భారాసకు ఆపాదించే కుట్ర

కబురు, హైదరాబాద్ నవంబర్ 13

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి అరెస్టును భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఖండించారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ప్రజలు చేసిన తిరుగుబాటును భారాసకు ఆపాదించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో కార్యకర్తలతో మాట్లాడినా నేతలను అదుపులోకి తీసుకుంటున్నారన్నారు. ప్రజా తిరుగుబాటు అణచివేతకు అప్రజాస్వామిక చర్యలకు దిగారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు తప్పవని బెదిరిస్తున్నారని దుయ్యబట్టారు. తమను భయపెట్టాలని చూస్తే అది మూరపు చర్యే అవుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అప్రజాస్వామిక చర్యలపై పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఎంత అణచివేసే ప్రయత్నం చేస్తే అంతగా పోరాటం చేస్తామన్నారు. లగచర్లలో అరెస్టు చేసిన రైతులను విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిని అదుపులోకి తీసుకోవడాన్ని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఖండించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. పాలన గాలికి వదిలి అక్రమ కేసులతో రాజకీయ కక్ష తీర్చుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. పచ్చని పొలాల్లో ఫార్మాసిటీ పేరిట చిచ్చు పెట్టడమేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను అక్రమ అరెస్టులు, కేసులతో అణచివేయలేరన్నారు. ప్రజల తరఫున ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# దేశంలో ఇక బుల్డోజర్ న్యాయం చెల్లదు



- జడ్జిలా వ్యవహరించే అధికారం లేదు
- ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందకే వస్తుంది
- నిందితులు అయినంత మాత్రాన ఇళ్లు కూల్చేస్తారా
- రాష్ట్రాల బుల్డోజర్ న్యాయంపై సుప్రీం ఆగ్రహం
- చర్యలు తీసుకునే అధికారులపై పెనాల్టీ
- ఆక్రమణదారులకు తీర్పు వర్తించదు
- సుప్రీం ధర్మాసనం కీలక తీర్పు...

కబురు,న్యూఢిల్లీ,నవంబర్ 13

బుల్డోజర్ల న్యాయంపై సుప్రీంకోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎగ్జిక్యూటివ్ అధికారులు న్యాయ పక్రియను తమ చేతుల్లోకి తీసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది. నిందితులను దోషిగా చిత్రీకరించలేమని, దాని ఆధారంగా వాళ్ల ప్రాపర్టీలను నాశనం చేయడం సరికాదని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. కేవలం నిందితులో లేక దోషులో అయినంతమాత్రానా, వాళ్ల ఇండ్లను కూల్చడం రాజ్యాంగవ్యతిరేకమే అవుతుందని సుప్రీంకోర్టు చెప్పింది. వివిధ నేరాల్లో నిందితులుగా ఉన్న వారి ఇండ్లను అక్రమంగా కూల్చుతున్నారని వేసిన పిటీషన్‌పై సుప్రీంకోర్టు న్యాయవిచారణ చేపట్టింది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసుల్లో తీర్పును ఇచ్చింది. నిందితుల ఇండ్లను కూల్చడం రాజ్యాంగ వ్యతిరేకం అని, అలాంటి చర్యలకు పాల్పడిన అధికారులపై పెనాల్టీ వేయాలని కోర్టు సూచించింది. నిందితులు, దోషులకు కొన్ని హక్కులు ఉంటాయని కోర్టు చెప్పింది. ఈ క్రమంలో బుల్డోజర్ల న్యాయంపై దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను జారీ చేసింది. రాత్రికి రాత్రే మహిళలు, చిన్నారులను వీధుల్లో చూడడం సంతోషకరమైన అంశం కాదు అని కోర్టు వెల్లడించింది.

## భారాస నేత పట్నం నరేందర్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్



కబురు, కొడంగల్:నవంబర్ 13

భారాస నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి ఘటనలో నరేందర్‌రెడ్డి ప్రమేయం ఉందనే ఆరోపణల నేపథ్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కొడంగల్ కోర్టులో హాజరుపరిచారు. అనంతరం న్యాయస్థానం అతనికి ఈనెల 27 వరకు రిమాండ్ విధించింది.

02

## ముఖ్యమంత్రికి ఈ మధ్య మద్యం అమ్మకంపై ప్రేమ ఎక్కువైంది



కబురు, నల్లగొండ నవంబర్ 13

: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ మధ్య మద్యం అమ్మకంపై ప్రేమ ఎక్కువైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు పరిశీలించారు.వడ్లు కొనకపోతే అధికారులను మిల్లర్లను ఎందుకు కొనట్లేదని అడగడం లేదు కానీ.. మందు తక్కువ అమ్మిన ఎక్సైజ్ అధికారులకు మెమోలు ఇస్తున్నారు. మందు అమ్మకాల టార్గెట్ పెట్టి జనాలకు మందు ఎక్కువ తాగించి ఆదాయం పెంచాలని ఒత్తిడి చేస్తూ మెమోలిస్తూ ట్రాన్స్‌ఫర్లు చేస్తున్నారు.

02



02

## 21, 22 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన

### అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

కబురు, హైదరాబాద్ నవంబర్ 13

ఈ నెల 21, 22 తేదీల్లో రెండు రోజులపాటు నగరంలో భారత రాష్ట్రపతి ముర్ము పర్యటించనున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారుల తో సమావేశమయ్యారు.

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

# దేశంలో ఇక బుల్డోజర్ న్యాయం చెల్లదు

మొదటిపేజీ తరువాయి
ఇండ్లను, అక్రమ ప్రాపర్టీలను ధ్వంసం చేసే పక్రియను వీడియో తీయాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ప్రజాభూమిలో అక్రమ నిర్మాణం చేపడితే తమ ఆదేశాలు ఆ కేసుల్లో అమల్లోకి రావు అని కోర్టు తెలిపింది. వివిధ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఆస్తులను బుల్డోజర్లతో కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. అధికారులు ఒక వ్యక్తి దోషి అని తేల్చి చెప్పలేరని, జడ్జిలా వ్యవహరించి నిందితుల స్థిరాస్తులను కూల్చివేయడం తగదని స్పష్టం చేసింది. రాష్ట్రాలు, ఆయా ప్రభుత్వాల అధికారులు మితిమీరి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే ధిక్కార చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ధర్మాసనం హెచ్చరించింది. కూల్చివేత పక్రియలో నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే, ఆ ఆస్తి పునరుద్ధరణకు సంబంధించిన పరిహారాన్ని అధికారుల జీతం నుంచి వసూలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది.'కార్యనిర్వాహక అధికారి ఒక వ్యక్తిని దోషిగా ప్రకటించలేరు. ఆ అధికారి న్యాయమూర్తిగా మారి, నిందితుల ఆస్తులను కూల్చివేయాలని నిర్ణయం తీసుకోలేరు. ఏకపక్ష చర్యల నుంచి పౌర హక్కులకు రాజ్యాంగం రక్షణ కల్పిస్తుంది. ఒక సామాన్య పౌరుడి ఇంటి నిర్మాణంలో అతడి ఎన్నో ఏళ్ల శ్రమ, కలలు కలగలిసి ఉంటాయి. దానిలో వారి భవిష్యత్తు, భద్రత ఇమిడి ఉంటుంది. ఆ ఇంట్లో ఒక్కరే నిందితుడు అయినప్పుడు.. అందులో నివసించే మిగతా వ్యక్తులకు ఆశ్రయం లేకుండా ఎలా చేస్తారు..?అలాగే అక్రమకట్టడాల తొలగింపు కోసం ఇంటి యజమానికి 15 రోజుల గడువు ఇవ్వాలి. అంతేగాకుండా మూడు నెలల్లో మున్సిపల్ అధికారులు ఒక డిజిటల్ పోర్టల్‌ను సిద్ధం చేయాలి. ఇప్పటివరకు ఇచ్చిన షోకాజ్ నోటీసులు, అక్రమ నిర్మాణాలపై తుది ఉత్తర్వులకు సంబంధించిన వివరాలు అందులో పొందుపరచాలని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. అయితే, రహదారులు, ఫుట్‌పాత్‌ల మీద, రైలు మార్గాలు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాల పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలకు తమ ఆదేశాలు వర్తించవంటూ మినహాయింపు నిచ్చింది. కాగా ఈ విషయంపై సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ గతంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చర్యల ద్వారా పౌరుల గొంతు నొక్కడం సరైనది కాదని.. చట్టబద్ధమైన పాలన జరుగుతున్న సమాజంలో బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల నివాసాల రక్షణ, భద్రత వారి ప్రాథమిక హక్కుల కిందకు వస్తాయని.. వాటిని కూల్చివేసే అధికారం ప్రభుత్వాలకు ఉండదని ఆయన పేర్కొన్నారు. దీనికి అనుమతిచ్చిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా కొద్దికాలంగా 'బుల్డోజర్' చర్యలు హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఇది రాజకీయాల్లో కీలక అంశమైంది. బుల్డోజర్ న్యాయం పేరుతో పలు రాష్ట్రాలు ఈ అస్త్రాన్ని ప్రయోగి స్తున్నాయి. యూపీలో తొలుత మొదలైన ఈ ధోరణి.. ఆ తర్వాత ఇతర రాష్ట్రాలకూ పాకింది. దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో వివిధ రాష్ట్రాలు నిందితుల ఇళ్లు, ప్రైవేటు ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడాన్ని ఇప్పటికే పలు మార్లు సుప్రీం కోర్టు తప్పుబట్టింది. నిందితుల ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడం సరికాదని స్పష్టం చేస్తూ, అక్రమంగా ఒక్క కట్టడాన్ని ధ్వంసం చేసినా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడినట్లేనని హెచ్చరించింది.

## సంపాదకీయం

### మూసీ ప్రాజెక్టు పట్నంకే పరిమితమా?

కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన మూసీ సుందరీకరణ ప్రాజెక్టు గురించి అవునని, కాదని అన్ని రాజకీయ పార్టీలు, రకరకాల సంస్థలు, వ్యక్తులు గత రెండు నెలలుగా మాట్లాడుతూనే ఉన్నారు. ప్రభుత్వమేమో ఎట్టి పరిస్థితిలో అయినా మూసీ ప్రాజెక్టు విషయంలో వెనక్కిపోయేది లేదు, మేము ముందుకే వెళ్తాం అని ప్రకటిస్తూనే ఉంది. ఎప్పుడూ లేంది ఎందుకో రాజకీయ పార్టీలకు మూసీ బస్తీలలో ఎంతో కాలంగా ఉంటున్న ప్రజలపై అకస్మాత్తుగా ప్రేమ పుట్టుకొచ్చింది. ప్రజలను రెచ్చగొడుతున్నారు, వాళ్లను మురికి వాతావరణంలో ఉన్న బస్తీలలోనే ఉంచుతారా, మీరు వాళ్లుండే బస్తీల ప్రక్కన ఉంటారా అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తే, ఉంటాము అని ప్రతిపక్ష పార్టీలు జవాబు చెప్పుతున్నాయి.అసలు ఇంత కాలంగా నది పక్కన ఉన్న మురికిని శుభ్రం చేసుకొని చిన్న చిన్న గృహాలు నిర్మించుకొని ఉంటున్న ప్రజలు ఏమంటున్నారు అన్న విషయం రాజకీయ పార్టీల నాయకులు పట్టించుకోవడం లేదు. ఆ ప్రజలు గత నలభై సంవత్సరాలుగా మాకు మెరుగైన గృహాలు నిర్మించి ఇవ్వండి, మేముండే ప్రదేశాలను సమీక్షించి వీలైతే మేముండే స్థలాలకు చట్టపరంగా నివాస హక్కులు కల్పించండి అని అడుగుతున్నారు. ఇదే ప్రశ్న కొన్ని పౌర సంస్థలు ప్రజల తరపున ఎన్నికల సమయంలో, ప్రభుత్వంలో ఉన్న పార్టీ ముందు, అధికారంలోకి రావాలనుకున్న పార్టీ ముందు పెడుతూనే ఉన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా మూసీ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ వస్తున్నాయి. చంద్రబాబునాయుడు మూసీ మురికి కాలువ లాగా ఉంది. దాన్ని కుదించి, కుదించగా ఏర్పడే స్థలాన్ని వ్యాపార కేంద్రాలు, పార్కులు, తదితర వినోద కేంద్రాలుగా తయారుచేస్తానని ప్రయత్నించి భంగపడ్డాడు. 2000 సంవత్సరంలో భారీ వర్షాల వల్ల, మూసీకి వరదలొచ్చి ఆయన చేసిన ప్రయత్నాన్ని భంగపరిచాయి. 2004లో వైఎస్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మూసీని సుందరీకరిస్తాం అని ప్రకటించి, మీరాలం చెరువు నుండి నాగోల్ వరకు గల 21 కిలోమీటర్ల మూసీ ప్రాంతాన్ని మూడు భాగాలుగా విభజించి వాటికి అందమైన పేర్లు పెట్టి, ఆ ప్రాజెక్టు కోసం కొంత డబ్బు ఖర్చు పెట్టింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ రెండు సంవత్సరాలకు కేసీఆర్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కోసం ఒక సంస్థను ఏర్పరచి కొంత బడ్జెట్ కేటాయించి, గతంలో కాంగ్రెస్ ప్రకటించిన పథకాన్నే దాదాపుగా ఖరారు చేసి, సర్వే నిర్వహించి మూసీలో అక్రమ నిర్మాణాలు అని ఒక జాబితా ప్రకటించింది. ఆ ప్రభుత్వంలోని నాయకులే ఇప్పుడు మూసీనది చుట్టు ప్రక్కల ఉన్న బస్తీల లోంచి ప్రజలను తరలివెళ్లవద్దని ఉపన్యాసాలు ఇస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం కొన్ని మురుగునీటి శుద్ధి ప్లాంట్లను నిర్మించింది, కొంతమేరకు రిటైనింగ్ గోడను నిర్మించింది. గత 28 సంవత్సరాలలో పాలనలో ఉన్న మూడు ప్రభుత్వాలు మూసీ అభివృద్ధి కోసం రూ.348 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.గత ఏడాది డిసెంబర్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది మాసాలకు ముఖ్యమంత్రి, తన క్యాబినెట్‌లో చర్చించి మూసీ ప్రక్షాళన పేరుతో భారీ నిధుల ఖర్చుతో చేపట్టే ప్రాజెక్టు గురించి ప్రకటన చేసారు. ఒకసారి మూసీ ప్రక్షాళన అని, నది పునరుద్ధరణ అని, నదిలో ప్రవహించే నీటిని శుద్ధి చేయడం అని రకరకాల ప్రకటనలు ప్రభుత్వ అధినేతలు చేస్తూ వస్తున్నారు. చాలా హడావిడిగా సర్వే చేసి నదిగర్భంలో ఉన్న కుటుంబాలను గుర్తించి, వాళ్లను ఇదివరకే నిర్మాణం అయి ఉన్న రెండు పడకల గృహాల్లో పునరావాసం కల్పిస్తామని, చట్టపరమైన పక్కా హక్కుల పత్రాలు అందజేస్తామని ప్రకటించి కొంతవరకు అమలు కూడా చేసింది. పౌర సంస్థలు, సంఘాలు నిర్వాసిత కుటుంబాలకు అండగా ఉండి వివిధ దశల్లో ప్రభుత్వాధికార్లతో చర్చలు జరుపుతున్నారు. చాలా బలంగా పౌర సంస్థలు తమ గొంతులు కలిపి నిర్వాసితుల పక్షాన ఉండటంతో ప్రభుత్వం, నదీగర్భంలో ఉన్న కుటుంబాలను బలవంతంగా తరలించమని, ఎట్టి పరిస్థితిలోనూ పోలీసులను, నిర్బంధ పద్ధతులను ప్రయోగించమని, హైడ్రా సంస్థను అసలే వాడమని హామీ ఇచ్చి, ఇప్పటికి ఆ హామీకి కట్టుబడి ఉంది. అయితే ఆ కుటుంబాలను దూరంగా తరలిస్తే జీవనోపాధి సమస్య తలెత్తుతుంది కాబట్టి, జీవనోపాధికి సంబంధించిన ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టే విషయం, గృహాల స్వంతదార్లే కాకుండా అందులో కిరాయికి ఉండే కుటుంబాలకు ఇండ్లు కేటాయింపు లాంటి తదితర సమస్యలను ప్రభుత్వం పౌర సమాజ సంస్థలను చర్చలకు ఆహ్వానించి పరిష్కార దిశగా ఆలోచించే దిశలో ఉంది. ఇదివరకే ఉన్న మురుగునీటి శుద్ధి ప్లాంట్లు మాత్రమే కాక ఇంకా కొన్నింటిని నిర్మించి మురుగునీటిని సంపూర్ణంగా శుద్ధి చేస్తామని ప్రభుత్వం చెప్పుతుంది. కాని మామూలు నీటి కాలుష్యం కాకుండా అర్సెనిక్, సైనేడ్ లాంటి విషపదార్థాలు కూడా కలిసిపోయిన నదిలోని రసాయన నీరును శుభ్రపరిచే సమర్థత కలిగిన ప్రక్రియ గల ప్లాంటు నిర్మించగలదా, అంత సమర్థమైన సాంకేతిక పరిజ్ఞానం మనకు అందుబాటులో ఉందా అనే ప్రశ్నలు వస్తున్నాయి.ప్రభుత్వం ముందుగా నదిలో కలిసే మురుగునీటి వ్యర్థాలను, ఫ్యాక్టరీల నుంచి వచ్చే రసాయనిక వ్యర్థాలను కట్టడి చేసే ప్రయత్నం, మురుగుశుద్ధి ప్లాంట్ల నిర్మాణాలు, ప్రాజెక్టుకు సంబంధించిన ఇతర కార్యక్రమాలు చేపట్టకుండా, ముందు ప్రజలను వాళ్లు నివసిస్తున్న గృహాల నుంచి తరలించే కార్యక్రమమే ప్రధానంగా చేపట్టిందన్న ప్రశ్నకు సంతృప్తికరమైన వివరణ ప్రభుత్వం ఇవ్వడం లేదు. ఇదివరకే నదిలోకి వచ్చే చిన్న పెద్ద 36 నాలాలను గుర్తించి వాటిని ఇంటర్‌సెప్టివ్ పైప్‌లైన్లకు అనుసంధానం చేయడం జరిగింది. అయితే అది లోపాలతో ఉందని నిపుణులు చెపుతున్నారు. అంతే కాకుండా కొత్తగా నగరంలో ఇంకా కొన్ని ప్రదేశాల నుండి మురికి నీరు నదిలోకి వచ్చి కలుస్తుంది. ముందుగా ఈ వ్యవస్థను పటిష్ఠపరచాలని ఆ రంగంలో ఉన్న నిపుణులు అంటున్నారు.మూసీ బఫర్ జోన్‌లో అయిదారు రకాల భూములున్నాయి. వాటికి సంబంధించిన డాక్యుమెంట్లు ప్రజల దగ్గర ఉన్నాయి. నిజాం కాలం నుండి ప్రజలు అనుభవిస్తున్న దస్తగర్దాన్, ఇనాం భూములు, ఖాస్రా భూములు, చెస్సాల భూములు, లావాణీ పట్టాలు, ఏక్‌సాల్ పట్టా భూములు ఉన్నాయి. వీటి గురించి వివరాలు సేకరించి, ఆ భూముల్లో ఉన్న వారిని తొలగించదలచుకుంటే ఆ కుటుంబాల పునరావాసం, వారికి నష్టపరిహారం, ఇంకా వేరే ప్రదేశాల్లో భూములు ఇవ్వడం లాంటి అంశాల గురించి ప్రభుత్వం పని మొదలుపెట్టలేదు. నదిగర్భంలో ఉన్న ప్రజల గృహాలకు మాత్రమే గుర్తులు పెట్టి వారిని తరలించడమే ప్రాధాన్యత అంశంగా ప్రభుత్వం పెట్టుకుంది.మూసీ నది ఉప్పల్ దాటిన తర్వాత దాదాపు 100 కిలోమీటర్లు సూర్యపేట ప్రాజెక్టు వరకు ప్రవహించి, అక్కడ నుంచి 74 కి.మీ ప్రవహించి నల్లగొండ జిల్లాలో కృష్ణానదిలో కలుస్తుంది. ఉప్పల్ నుండి సూర్యపేట వరకు ఉన్న దాదాపుగా 200 గ్రామాల ప్రజలు, ప్రభుత్వం మూసీ నదిని శుభ్రపరచడం లక్ష్యంగా పెట్టుకున్నందుకు చాలా సంతోషిస్తున్నారు. అయితే తమ గ్రామాలలో మూసీ కాలుష్యం వల్ల నెలకొన్న పరిస్థితుల గురించి, తమ జీవితాలు విధ్వంసం తీరుతెన్నుల గురించి మాట్లాడడం లేదని, అసంతృప్తితో ఆగ్రహంతో ఉన్నారు. మా హక్కుల బృందం ఆ గ్రామాలు పర్యటించినప్పుడు చాలా విషయాలు తెలిపారు. మూసీ ప్రాజెక్టు గురించి ప్రతి రోజు మాట్లాడుతున్న, ప్రశ్నిస్తున్న పౌర సంస్థల ప్రతినిధులు గాని, ప్రతిపక్ష పార్టీలు గాని, ప్రభుత్వ అధికారులు గాని ఇంతవరకు తమ గ్రామాలను సందర్శించలేదని తెలిపారు. వారు ప్రభుత్వం తలపెట్టిన మూసీ పునరుద్ధరణ ప్రాజెక్టులో మూసీ పరివాహక ప్రాంతాన్ని కూడా భాగం చేయాలని బలంగా కోరుతున్నారు.

## ముఖ్యమంత్రికి ఈ మధ్య మద్యం అమ్మకంపై ప్రేమ ఎక్కువైంది

మొదటిపేజీ తరువాయి
25 మంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్లకు మెమోలు జారీ చేశారు. తెలంగాణను తాగుబోతుల తెలంగాణ చేయాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడు. ప్రజల ప్రాణాలు పోయినా పర్వాలేదు కానీ మద్యాన్ని ఏరులై పారిస్తామని కంకణం కట్టుకున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు.తెలంగాణలో ఆడబిడ్డలకు రూ. 2500 ఇస్తానని ఎన్నికల హామీ ఇచ్చావు కానీ విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేసి మహిళల పుస్తెలు తెంపుతున్నావ్. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణమిస్తామని చెప్పి మోసం చేసావ్. వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం మహిళలకు అందజేయడం లేదు. భర్తలకు మద్యం తాగించి ఇల్లు గుల్ల చేయాలని చూసి మహిళలను ఇబ్బంది పెడుతున్నావ్.ముఖ్యమంత్రి ప్రజల గురించి కాకుండా పైసల గురించి మాత్రమే ఆలోచిస్తున్నాడని హరీశ్‌రావు పేర్కొన్నారు.రైతులకు పెట్టుబడి సాయం అందిందా లేదా రుణమాఫీ జరిగిందా లేదా సకాలంలో బోనస్ అందించారా లేదా, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేశారా లేదా అనే సోది లేదు. రాష్ట్రంలో 90 లక్షల మెట్రిక్ టన్నులు కొంటామని ప్రభుత్వం ప్రకటించింది కానీ ప్రభుత్వ పరిస్థితి చూస్తుంటే 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కూడా కొనే పరిస్థితి లేదు. పక్క రాష్ట్రం నుంచి దళారుల వచ్చి తెలంగాణలో రైతుల వద్ద తక్కువ రేటుకు ధాన్యాన్ని కొంటున్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి మీద ఒట్టు పెట్టి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని మోసం చేశావ్. రేవంత్ రెడ్డి రాజ్యంలో రైతులు దుఃఖపడుతున్నాడు. ధాన్యం కొనుగోలులోనే కాదు పత్తి కొనుగోలు విషయంలోనూ ప్రభుత్వం తీవ్రంగా విఫలమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రూ. 15000 రైతుబంధు రైతులకు ఇవ్వాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## భారాస నేత పట్నం నరేందర్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్

మొదటిపేజీ తరువాయి
దీంతో నరేందర్‌రెడ్డిని చర్లపల్లి జైలుకు తరలించనున్నారు.లగచర్ల ఘటనలో మంగళవారం 16 మందిని రిమాండ్‌కు తరలించిన పోలీసుల.. బుధవారం మరో నలుగురిని అరెస్ట్ చేశారు. వీరిలో ప్రధాన నిందితుడు సురేశ్ సోదరుడితో పాటు మరో ముగ్గురు ఉన్నారు.

## 21, 22 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన

మొదటిపేజీ తరువాయి
కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు మాన్యువల్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఆమె ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని అన్నారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు అన్ని వేదికల వద్ద తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ÷ర్ టెండర్లను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఓంజఆ శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖ ను ఆదేశించారు. డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, డీజీ అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్‌రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మరోమారు మహారాష్ట్ర ప్రచారంలో సిఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి
మహారాష్ట్రలో ఇండియా కూటమి తరఫున ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు వారం రోజులు మాత్రమే సమయం ఉండడంతో అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో తన ప్రచారంలో ముందుకు తీసుకెళ్లిన రేవంత్ రెడ్డికి ఉన్న క్రేజ్‌ను ఉపయోగించుకునేందుకు మహాకూటమి నేతలు సిద్ధమయ్యారు. తెలంగాణ తరహాలో సక్సెస్ మంత్రం సిద్ధం చేయాలని మహా అఘాది నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రచార వ్యూహాలు, అనుసరించాల్సిన విధివిధానాలను కూటమి నేతలకు వివరించనున్నారు. మహారాష్ట్రలో ర్యాలీలు, రోడ్లు, షోలు, కార్నర్ మీటింగ్‌లకు సంబంధించిన కార్యక్రమాలను నేతలకు సీఎం వివరించనున్నారు. అక్కడ ఎన్నికల ప్రచారంలో కూడా పాల్గొననున్నారు. అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. మహాకూటమి తరపున భారీ ర్యాలీలు, రోడ్ షోలు, కార్నర్ మీటింగ్ లు ప్లాన్ చేస్తున్న తరుణంలో వచ్చే వారం సీఎం మరోసారి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వెళ్లనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## అధికారులపై దాడి, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం.. ఒక్కసారి కేసు నమోదైతే జీవితం అంధకారమే...



నిరసనలు, ఆందోళనలు శాంతియుతంగా సాగితే ఎలాంటి సమస్య లేదు. కానీ ఏ మాత్రం హద్దులు మీరినా ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన, అధికారులపై చేయి చేసుకున్నా.. భవిష్యత్తు అంధకారమయ్యే అవకాశం ఉంది. వికారాబాద్ జిల్లా దుద్యాల్ మండలం లగచర్ల గ్రామంలో అధికారులపై దాడి ఘటన రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా పెను సంచలనంగా మారింది. ఏకంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై చేయి చేసుకోవడం, ఇతర అధికారులపై కర్రలు, రాళ్లతో దాడులు చేయడం తీవ్ర దూమారం రేపుతోంది. ఈ నేపథ్యంలో అందోళనలు, ధర్నాల్లో హద్దుమీరి ప్రవర్తించినా.. అధికారుల విధులకు ఆటంకం కలిగించడం, వారిపై భౌతిక దాడులకు పాల్పడితే ఎదురయ్యే పరిణామాలు చాలా కఠినంగా ఉంటాయి. క్షణికావేశంలో ఏ చిన్న తప్పు చేసినా.. ఆ తదుపరి నమోదయ్యే కేసులు, పెట్టె సెక్షన్లు జీవితాంతం కుమిలిపోయేలా చేస్తాయి. ఒక రకంగా చెప్పాలంటే స్వయంగా జీవితంలో అంధకారం నింపుకున్నట్లే..వాస్తవంగా ప్రభుత్వ ఉద్యోగులతో దురుసు, అనుచిత ప్రవర్తనను ఎట్టి పరిస్థితుల్లో సహించేదిలేదని చట్టం చెబుతోంది. ఈ సందర్భంలో అసలు సమస్య పరిష్కారం కాకపోగా కొత్త చిక్కులు వచ్చే అవకాశం ఉంటుందని న్యాయనిపుణులు చెబుతున్నారు. సాధారణ ప్రభుత్వ ఉద్యోగి నుంచి ఉన్నతాధికారి వరకు ప్రతి ఒక్కరు ప్రభుత్వ ప్రతినిధిగా ఉంటారు. అలాంటి వారి విధులను గౌరవించాల్సి ఉంటుంది. వారితో సత్ప్రవర్తన కలిగి ఉండడం ఎంతో ముఖ్యం. ఏ ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించినా వారిపై భౌతిక దాడులకు దిగిన, ప్రభుత్వ వాహనాలను ధ్వంసం చేసినా శిక్షార్హులు అవుతారు.

### కేసులు.. సెక్షన్లు.. ఇలా

ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు హద్దు మీరితే ప్రధానంగా జరిగేది ప్రభుత్వ ఆస్తులు లేదా వాహనాలు ధ్వంసం అయ్యే అవకాశం ఉంటుంది. దీంతో పాటు అధికారుల పట్ల దురుసు ప్రవర్తన, వారి విధులను అడ్డుకోవడం, భయభ్రాంతులకు గురిచేయడం, హత్యాయత్నం వంటివి చోటు చేసుకుంటున్నాయి. దీంతో ఇలాంటి వ్యవహారాల్లో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తూ.. చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనకాడటం లేదు. ప్రభుత్వ అధికారుల విధులను అడ్డుకొని ఆటంకం కలిగించడం బీఎన్ఎస్ చట్టం సెక్షన్ 132 కింద నేరంగా పరిగణిస్తారు. ఆస్తుల విధ్వంసం, వాహనాలు ధ్వంసం చేయడం చేస్తే పీడీపీ చట్టం సెక్షన్ 3,4 కింద కేసులు నమోదు చేస్తారు. అధికారులను, సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేయడం, గాయపర్చడం చేస్తే బీఎన్ఎస్ చట్టం 118,180 సెక్షన్ల కింద కేస్ ఫైల్ చేస్తారు. ఇక హత్యాయత్నం వంటి కేసులు బీఎన్ఎస్ సెక్షన్ 109 కింద కేసు నమోదు చేస్తారు. ఇవే కాకుండా ఘటన తీవ్రతను బట్టి వివిధ సెక్షన్లు ఉపయోగిస్తారు పోలీసులు. ఇక ఇందులో హత్యాయత్నం కింద పదేళ్ల వరకు శిక్ష లేదంటే జరిమానా విధించవచ్చు. నేరం రుజువు అయితే ఒక్కో సందర్భంలో రెండు అమలు చేసే అవకాశం ఉంటుంది.ఘటనలు జరిగే సందర్భం, కారణాలు ఏవైనా ఆ తర్వాత తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. క్షణికావేశంలోనైనా రెచ్చిపోయి చేసిన చట్టం మాత్రం చూస్తు ఊరుకోదు. యువతకు ఉద్యోగ ప్రయత్నాలు, విదేశాలకు వెళ్లాల్సిన వారికి ఈ పరిణామాలు ఆటంకంగా మారుతాయి. అన్ని వదులుకొని కోర్టుల చుట్టూ తిరగడమే కాకుండా.. నేరం రుజువైతే కటకటలాపాలవ్వాల్సిందే. అందుకే ప్రభుత్వ ఉద్యోగుల పట్ల సత్ప్రవర్తన కలిగి ఉండడంతో పాటు ప్రభుత్వ ఆస్తుల పట్ల విధ్వంస వైఖరిని వీడనాడాలి.

## కులగణనకు ప్రతి ఒక్కరు సహకరించాలి.. కౌన్సిలర్ బాడీ శ్రీనివాస్



**కబురు న్యూస్, బాన్సువాడ నవంబర్ 13**
బాన్సువాడ పట్టణంలోని టీచర్స్ కాలనీలో జరుగుతున్న సమగ్ర కులగణన సర్వేను బుధవారం శ్రీనివాస్ ఎన్యుమరెటర్ లతో కలిసి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయించారు. సందర్భంగా కౌన్సిలర్ బాడీ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల గణన సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించి తమ వివరాలను ఎన్యుమారేటర్లకు తెలియజేసి సర్వేలో నమోదు చేయించుకోవాలని కాలనీవాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుల గణన సర్వేను పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి



**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 13**
బాన్సువాడ మండలంలోని సోమేశ్వర్ గ్రామంలో జరుగుతున్న సమగ్ర కుల గణన సర్వేను బుధవారం సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్యుమారేటర్స్ సర్వేకు వెళ్ళినప్పుడు కుటుంబ సభ్యుల వివరాలు



తప్పిదాలు లేకుండా నమోదు చేయాలని, సర్వేను వేగవంతం చేయాలని ఆమె సిబ్బందికి సూచించారు. అనంతరం రహదారి నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరప్రసాద్, అధికారులు అంజు, పంచాయతీ కార్యదర్శి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు

## పెట్రోల్ బంకును ప్రారంభించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



**కబురు న్యూస్,జుక్కల్,నవంబర్ 13 :**
జూకల్ మండలంలోని ఖండేబల్లూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంకును బుధవారం స్థానిక ఎమ్మెల్యే తోటా లక్ష్మీకాంత్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన



పెట్రోల్, డీజిల్ అందించి అందరి మన్ననలు పొందాలని, వ్యాపార రంగంలో మరింత రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి దివ్యాంగ వికలాంగుల విద్యార్థులకు 25 వేల రూపాయల విరాళం అందించిన కంటి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి

**కబురు న్యూస్, జమ్మికుంట నవంబర్ 13**
జమ్మికుంట పట్టణ రూప కంటి దావకాన ప్రముఖ నేత్ర వైద్యులు చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాల ఆశ్రమాన్ని అమెరికాలో ఉంటున్న తన మనవడు వివేకానంద రెడ్డి తో నేటి రోజున ఆశ్రమాన్ని సందర్శించారు.బుద్ధి మాంద్యత పిల్లలకు ఏ విధంగా బోధించాలా,ఏ ఏ వయసు వారికి వారి ఐ క్యు ప్రకారంగా ఎలా మోటివేషన్ చేయాలా,ఇందులో ప్రత్యేక ఉపాధ్యాయుల పాత్ర ,తల్లిదండ్రుల పాత్ర ,,కుటుంబ సభ్యుల పాత్ర ,,సమాజం పాత్ర తదితర అన్ని విషయాలను ఆశ్రమాన్ని సందర్శించినప్పుడల్లా ఆశ్రమంలో పనిచేసే సిబ్బందికి మోటివేషన్ తరగతులు ప్రతి సంవత్సరం తీసుకుంటున్నారు.ఈ దివ్యాంగ విద్యార్థుల పిల్లలు నా వాళ్ళు , నాకుటుంబ సభ్యులు నా అనే భావన ఉన్నప్పుడే దివ్యాంగ విద్యార్థుల్లో కొంత మార్పు, కొంత మెరుగు వస్తుందని ఆయన సిబ్బందికి సూచించారు.ఆశ్రమానికి సంబంధించిన అన్ని విషయాలు తన మనవడు వివేకానంద రెడ్డి కి వివరించి ఆయనతో 25 వేల రూపాయలు ఆర్థిక సహకారాన్ని ఆశ్రమానికి అందించారు.డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి అపారమైన అనుభవాన్ని, వారి సర్వీసును మా దివ్యాంగ పిల్లలకు ,ఆశ్రమంలో పనిచేసే సిబ్బందికి ,అందించాలని మా పెయింట్స్ కమిటీ మనస్ఫూర్తిగా కోరుకుంటుంది.25 వేల రూపాయలను ఆశ్రమానికి వితరణ చేసిన పెద్దలు చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి ,వారి మనవడు చిట్టి రెడ్డి వివేకానంద రెడ్డి కి మా పేరెంట్స్ కమిటీ తరఫున హృదయపూర్వక

# సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం...

# పార్టీ సీనియర్ నాయకులు కోణాల గంగారెడ్డి



**ప్రజాపక్షంబాన్సువాడ అక్టోబర్ 13**
రాష్ట్ర ప్రభుత్వం సర్వేల పేరుతో ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలను అందించకుండా కాలయాపన చేస్తుందని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కోణాల గంగారెడ్డి అన్నారు. బుధవారం ఆయన కబురు ప్రతినిధితో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ప్రజలకు అమలు కానీ హామీలను ఇచ్చి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ హామీలను అమలు పరుస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యారెంటీ హామీలను ఆటకెక్కించారన్నారు. ప్రజా పాలన పేరుతో ప్రజల నుండి దరఖాస్తులు తీసుకొని ప్రజాపాలన ద్వారానే ప్రజలందరికీ సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు అందిస్తామని చెప్పిన ప్రభుత్వము ఇటీవల డిజిటల్ సర్వే, ప్రస్తుతం సమగ్ర కుల గణన సర్వే పేరుతో కార్యక్రమాలు చేపడుతూ సంక్షేమ పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. సర్వేల పేరుతో పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లలకు పాఠాలు బోధించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వంలో కూడా సమగ్ర కుటుంబ సర్వే పేరుతో ఒకరోజు సర్వే నిర్వహించి సర్వే పేరుతో ప్రజాధనాన్ని వృధా చేశారన్నారు. ప్రజలకు రేషన్ కార్డులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు కావస్తున్న ఇప్పటివరకు రేషన్ కార్డులు అందివ్వకపోగా, సర్వేల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుండి దరఖాస్తులు తీసుకోవడానికే సరిపోతుందన్నారు. కుల గణన సర్వేలో 58 వరకు వరకు ప్రశ్నలు వేయడం, వ్యక్తిగత సమాచారం అడగడం ఎంతవరకు సమంజసమన్నారు.

**రైతు భరోసా అందించలేని ప్రభుత్వం...**

రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు 40 శాతం కూడా రైతులకు రుణమాఫీ అందించలేదని, లక్ష పైబడిన వారికి ఇప్పటివరకు రుణమాఫీ కాలేదన్నారు. ప్రతి పంటకు క్వింటాలకు 500 బోనస్ ధర కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం కేవలం సన్న రకానికి 500 బోనస్ అందజేస్తామని రైతుల జీవితాలతో ఆటలాడుతుందన్నారు. ఆసరా పెన్షన్లు 2000 నుండి 4 వేలకు పెద్ద తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు పెన్షన్ల ఉసేత్తడం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు తాము అధికారంలోకి వస్తే ఎకరాకు 15000 ఇస్తామని చెప్పి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు భరోసా కు ఎగనామం పెట్టారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిపక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాడుతామన్నారు.

# ప్రతిపక్షాలవి పసలేని ఆరోపణలు

**– జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి**



**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,నవంబర్ 13 :**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించుకోగానే ఏం చేయాలో అర్థం కాని బిజెపి టీఆర్ఎస్ నాయకులు తోక కాలిన కోతుల లాగా మాట్లాడుతున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడిస్తే అందులో మూడు నెలలు ఎలక్షన్ల సమయం గడిచిందని మిగిలిన సమయంలో ఇచ్చిన హామీలను మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గాని,,200 యూనిట్ల ఉచిత విద్యుత్ గాని, ఆరోగ్యశ్రీని 10 లక్షల వరకు పెంచడం గాని,రైతు రుణమాఫీ చేయడం గానీ,ఉచితగా సిలిండర్ అందించడం లాంటి హామీలను నెరవేర్చిందని మిగిలిన వాటిని కూడా తొందరలో నెరవేరుస్తుందని ఆయన అన్నారు. రుణమాఫీ కానీ వారికి రుణమాఫీ చేసే విధంగా ప్రభుత్వం ప్రణాళిక పరంగా ముందుకు వెళుతుందని,2 లక్షల పైన ఉన్న వారికి పైన మిగిలిన డబ్బులు చెల్లిస్తే రుణమాఫీ అవుతుందని ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతుబంధు పేరుతో అనర్హులైన వారికి రైతుబంధువేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో అలా కాకుండా అర్హులైన వారికి రైతుబంధు ఇచ్చే విధంగా ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తున్నందున రైతుబంధు ఆలస్యం అవుతుందని ప్రజలు గ్రహించారాని ఇది టిఆర్ఎస్ నాయకులు,బిజెపి నాయకులు ఎప్పుడు గ్రహిస్తారో ఆలోచించాలని ఆయన అన్నారు.ఏం మాట్లాడాలో అర్థం కాని స్థితిలో ఉనికి కాపాడుకోవడానికి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి,అసలు ప్రజలకు గాని పార్టీలో గాని అరవింద్ అసలు కనిపించడం లేదని,తనను ఎవరు పట్టించుకోవడంలేదని ఉనికి నిలబెట్టుకోవాలని నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అదే విధంగా రాష్ట్రస్థాయిలో కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితమైందని కేటీఆర్,హరీష్ రావు ఇష్టం వచ్చినట్టు అబద్ధాలు చెప్తున్నారని ఆయన అన్నారు.టిఆర్ఎస్,బిజెపి నాయకులు ప్రజలకు అబద్ధాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని ఒక్కసారి వారు ఆత్మ పరిశీలన చేసుకొని తమ ప్రభుత్వాలు ప్రజలకు ఏం చేశాయో,ఇచ్చిన హామీలను ఎంతవరకు నెరవేర్చాయో చూసుకోవాలని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజారెడ్డి,నరేందర్ గౌడ్,వైశాక్షి సంతోష్,కార్పొరేటర్ గడుగు రోహిత్, నాయకులు పంచరెడ్డి చరణ్ తదితరులున్నారు.

# కోర్టు కేసుల పరిష్కారంలో మరింత చేయుతనివ్వండి

**– జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల**




**కబురు న్యూస్,నిజామాబాద్,నవంబర్ 13 :**
బార్ అండ్ బెంచ్ సమన్వయంతో కక్షిదారులకు మెరుగైన న్యాయసేవలు అందించడం జరుగుతున్నదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు.న్యాయమూర్తులు, న్యాయవాదులు మరింత శ్రమిస్తే కక్షిదారులకు న్యాయఫలాలు మరిన్ని అందించడానికి అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు.నిజామాబాద్ బార్ అసోసియేషన్ కార్యాలయాన్ని సందర్శించిన ఆమె న్యాయవాదుల సమావేశంలో మాట్లాడారు.కోర్టుల ద్వారా సత్వర న్యాయాన్ని ఆశిస్తున్న న్యాయార్ధుల ఆశలకు అనుగుణంగా కష్టిద్దామని అన్నారు.న్యాయవ్యవస్థ పనితీరులో పారదర్శకత ఎంతో ఉన్నదని,దానిని కాలానికి సమయానికి అనుగుణంగా మార్చుకుని.సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించుకుందామని పేర్కొన్నారు. ప్రజలకు అన్ని రాజ్యాంగ వ్యవస్థలకంటే న్యాయవ్యవస్థ పైనే ఎక్కువగా ఆధారపడుతారని ఆ నమ్మకాన్ని దిగ్విణీకృతం చేద్దామని జిల్లాజడ్జి ఆశించారు. భారత సుప్రీంకోర్టు,తెలంగాణ రాష్ట్ర హైకోర్టు దిగువ కోర్టులపై చాలా ఆశలు పెట్టుకున్నాయని ఇక్కడ నే కోర్టుకేసులు పరిష్కారం అయితే ఎంతోమేలు కక్షిదారులకు చేసినవారం కాగలమని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు మరింత ఎక్కువగా కలిసికట్టుగా సమన్వయంతో పనిచేస్తే కోర్టులలో విచారణ దశలో ఉన్న కేసులను పరిష్కరించే వెలుసుబాటు లభిస్తుందని జిల్లాజడ్జి సునీత అన్నారు. బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాద సమాజం ఎల్లప్పుడు ప్రజలకు మెరుగైన,త్వరితగతిన న్యాయసేవలు అందించడానికి అవిరల కృషి చేస్తున్నదని తెలిపారు.జిల్లా ప్రజలకు జిల్లా న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టుతామని,కోర్టులలో న్యాయమూర్తుల కొరత?సిబ్బందికొరత ఉన్న చాలా కోర్టు కేసులు అనుకున్న దానికంటే ఎక్కువగానే పరిష్కారం అవుతున్నాయని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి తెలిపారు. సమావేశంలో అదనపు జిల్లాజడ్జి శ్రీనివాస్,సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు,జూనియర్ సివిల్ జడ్జి లు ఖుష్బూ ఉపాధ్యాయ్య,రికృష్ణ,హరి కుమార్,చైతన్య, బార్ ఉపాధ్యక్షుడు పెండెమ్ రాజు,ప్రధాన కార్యదర్శి వసంత్ రావు,కార్యదర్శి దొంన్వాల్ సురేష్,న్యాయవాదులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి , జిల్లా మంత్రి కి కృతజ్ఞతలు....

**కబురు న్యూస్, శంకర పట్నం నవంబర్ 13**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి , సహకరించిన జిల్లా మంత్రి ,ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు అని నూతనంగా హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా, నియామకమైన కేశవపట్నం ముద్దుబిడ్డ సాంఘిక సేవాకర్త, శంకరపట్నం మండలం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తణుకు ప్రభాకర్, కాచాపూర్ ముద్దుబిడ్డ నాంపల్లి తిరుపతి సభ్యులుగా వైస్ చైర్మన్ నియామకమైనందుకు కృతజ్ఞత సమావేశం బుధవారం కరీంనగర్ జిల్లా ,మానకొండూర్ నియోజకవర్గం, శంకర పట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభాకర్, తిరుపతి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల్లో శంకరపట్నం మండలం నుండి ఇద్దరికీ అవకాశం కల్పించినందుకు, ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా మంత్రి, పొన్నం ప్రభాకర్ గౌడ్, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, టీపీసీసీ సభ్యులు శంకరపట్నం మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, ఇతర కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు రైతులకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు నీ స్వార్థంగా నిష్పక్షపాతంగా రైతులకు సేవలందిస్తామని ప్రభాకర్ ,తిరుపతి వెల్లడించారు,

## ఎన్ఏఎస్ పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి...



- మండల విద్యాధికారి నాగయ్య..



**కబురు న్యూస్,బోధన్ నవంబర్13..**
నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని మండల విద్యాధికారి నాగయ్య సూచించారు. బుధవారం బోధన్ మండలంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లకు పట్టణంలోని డిప్యూటీ డీఈఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ నెల 30 న నిర్వహించే (నేషనల్ అచీవ్మెంట్ సర్వే) పరీక్ష ను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలకు చెందిన 3,6,9 తరగతి విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి నాగయ్య తెలిపారు. విద్యార్థులకు సంబంధించి అపార్ ఐడి పాఠశాలలు జనరేట్ చేయాలన్నారు. విద్యార్థుల వివరాలు సరి చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సూర్య కుమార్, రత్నాకర్, ఆరిఫోద్దీన్, బాలచంద్రన్, సిఆర్పిలు విజయ్, బాబు, యూసఫ్, శివానంద్, ప్రధానోపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాల కరెస్పాండెంట్లు పాల్గొన్నారు.

## క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడలలో రాణించాలి...

## నోడల్ అధికారి సాలం



**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 13**
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని జిల్లా నోడల్ అధికారి సలాం అన్నారు.. బుధవారం బాన్సువాడ మండలంలోని బోర్లామ్ క్యాంప్ గురుకుల పాఠశాలలో జరుగుతున్న జోనల్ స్థాయి క్రీడా పోటీలలో విజేతలైన క్రీడాకారులకు నోడల్ అధికారి సలాం మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి, పద్మ కుమారి, క్రీడాకారినులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే కు ప్రజలు సహకరించాలి...

## సబ్ కలెక్టర్ వికాస్..




**కబురు న్యూస్,బోధన్ నవంబర్13..**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఐఏఎస్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల సమగ్ర కుటుంబ సర్వే ను బోధన్ డివిజన్ లోని ప్రతి గ్రామంతో పాటు పట్టణంలో ఎన్యుమరేటర్లతో చేపడుతున్నామన్నారు. ప్రజలందరూ సమయమనంతో వ్యవహరిస్తూ తమ వివరాలను ఎన్యూమరేటర్లకు అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. బోధన్ డివిజన్ లో బుధవారం నాటికి 20శాతం సర్వే పూర్తి అయినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## చింతకుంట వృద్ధాశ్రమంలో అన్న వితరణ...

**కబురు న్యూస్,బోధన్ నవంబర్13..**
బోధన్ ఆర్ఎంపి, పి.ఎం.పి యూనియన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలోని చింతకుంట అనాధ వృద్ధాశ్రమంలో అనాధ వృద్ధులకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. అనాధ, వృద్ధాశ్రమాలలో ప్రతి నెల అన్న వితరణ కార్యక్రమం చేపట్టేందుకు తాము కృషి చేస్తామని పీఎంపీ, ఆర్ఎంపీ యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కట్టా అశోక్, బోధన్ మండల అధ్యక్షులు రాజగోపాల్ చారి, రుద్రూర్ మండల అధ్యక్షులు శంకర్, సెక్రటరీ కిషన్, గోపి, హుస్సేన్, ఖలీల్, హజార్, వృద్ధాశ్రమ నిర్వాహకులు మోహన్ లు ఉన్నారు.






## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి





**కబురు న్యూస్, కామారెడ్డి, నవంబర్ 13**
కామారెడ్డీ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను నియోజకవర్గంలోని 288 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాలపై దాడులను అరికట్టాలి...



**కబురు న్యూస్,బోధన్ నవంబర్13..**
రాష్ట్ర వ్యాప్తంగా హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని బీజేవైఎం ఆధ్వర్యంలో పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం బోధన్ పట్టణ అధ్యక్షులు గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై దాడులు చేస్తున్న మతోన్మాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వరుసగా దాడులు చేస్తున్న మతోన్మాదులపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. ఇకపై హిందూ దేవాలయాలపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని, అంతేకాకుండా ఆలయాలపై ఒక కొత్త జీఓ ను జారీ చేయాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు వాసు, అరవింద్, బి.వి.ఎస్ బోధన్ పట్టణ అధ్యక్షులు లింగం, కార్యకర్తలు కిరణ్, శ్రీను, రాజు, చిన్న, సురేష్, సంతోష్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీవీపీ ఆధ్వర్యంలో రాస్తారోకో




**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,నవంబర్ 13 :**
ఫీజు రీయెంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ లో విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా టీజీవీపీ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో 8214 వేల కోట్ల ఫీ రియంబర్స్ మెంట్,స్కాలర్ షిప్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు.గత ప్రభుత్వం విద్యార్థుల పట్ల చిన్నచూపు చూసిందని,కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి చేపట్టిన ఫీజు రీయెంబర్స్ మెంట్,స్కాలర్ షిప్ పథకాన్ని కొనసాగించలేకపోతున్నారన్నారు.మధ్య తరగతి విద్యార్థుల తలిదండ్రులు అప్పులు చేసి పుస్త మట్టెలు అమ్మి విద్యార్థులని చదివించుకుంటున్నారని,పేద విద్యార్థులు ఆర్థికంగా లేక చదువులు మని కూలీ పనులు చేసుకుంటున్న దౌర్భాగ్య స్థితి రాష్ట్రంలో ఉందని అన్నారు.తక్షణమే బకాయిలను విడుదల చేయాలని లేని పక్షాన విద్యార్థులతో మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు అఖిల్,వినయ్,సుజిత్,సాయి,మహేష్,200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండ్లను అందజేయాలని సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన మహిళలు



**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 13**
బాన్సువాడ పట్టణంలోని హరిజనవాడకు చెందిన మహిళలు తమకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేయాలని కోరుతూ బుధవారం సబ్ కలెక్టర్ కిరణ్మయిని ఆమె కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ హయాంలో 1983 సంవత్సరంలో ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరిగిందని వాటి స్థానంలో గత ప్రభుత్వం ఇండ్లను కూల్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇస్తామని చెప్పడంతో ఇండ్లను ఖాళీ చేసి అద్దె ఇళ్లలో నివాసముంటున్నామని, తమకు ఇండ్లను అందజేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తాడ్కోల్ ఇంటింటి కులగణన సర్వేను పరిశీలించిన ఎంపీడీవో



**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 13**
బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో జరుగుతున్న ఇంటింటి కులగణన సర్వేను బుధవారం ఎంపీడీఓ బషిరోద్దీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో ఎలాంటి తప్పిదాలు లేకుండా కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయాలని ఎన్యుమరేటర్స్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి,ఎన్యుమారెటర్ రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుమారుడి వివాహానికి హాజరైన వైస్ చైర్మన్



**కబురు న్యూస్ వర్ని, నవంబర్ 13**
వర్ని మండలంలోని అంబేం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పోచయ్య కుమారుడి వివాహానికి బుధవారం బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో రైతుల పోరాటాన్ని ఆపలేరు...

## సీనియర్ నాయకులు షేక్ జుబేర్



**కబురు న్యూస్ బాన్సువాడ , నవంబర్ 13**
రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అర్ధరాత్రి పూట అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా కంపెనీ ఏర్పాటు కొరకు పచ్చని పంట పొలాలను కాపాడుకోవాలని రైతులు ఆరాట పడ్డారని, ఫార్మా కంపెనీ ఏర్పాటుకు వ్యతిరేకమని చెప్పినందుకే రైతులపై కేసులు పనయించారన్నారు. రైతుల అరెస్టును బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖండిస్తుందన్నారు. రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు వారికి అండగా ఉండి రైతుల పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉందన్నారు.

## దుబాయ్ లో రోడ్డు ప్రమాదం...

## అమ్దాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి మృతి...

**కబురు న్యూస్,బోధన్ నవంబర్13..**
దుబాయ్ లో రోడ్డు ప్రమాదంలో అమ్దాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామానికి చెందిన చింతకుంట సుదర్శన్ కుమారుడు చింతకుంట హరికృష్ణ (38) దుబాయ్ లో రోడ్డు ప్రమాదంలో మరణించాడు. గత నెల అక్టోబర్ 24న బతుకు తెరువు కోసం దుబాయ్ లో ట్రాన్స్ గార్డ్ కంపెనీ లో క్లీనర్ గా పనిచేయడానికి వెళ్లారు. దుబాయ్ వెళ్లిన వారంలోగానే అక్టోబర్ 31న రోడ్డు దాటుతుండగా కారు ప్రమాదంలో హరికృష్ణ మరణించాడని కంపెనీ ప్రతినిధులు ఈ నెల 7న సమాచారం అందించారని కుటుంబ సభ్యులు తెలిపారు. గురువారం ఉదయం 5గంటలకు





హైదరాబాద్ రాజీవ్ గాంధీ విమానాశ్రయానికి మృతదేహం చేరుతుందని అన్నారు. మృతునికి భార్య, 3సంవత్సరాలు, ఒక సంవత్సరం వయసు గల ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి అండగా ఉండే వ్యక్తి మరణించడంతో భార్య, పిల్లలు, తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.దుబాయ్ కి బతుకు తెరువు కోసం వెళ్లి మరణించిన వ్యక్తి నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని భాధిత కుటుంబ సభ్యులు కోరారు.

# గ్రూప్-3 పరీక్షకు పక్కాగా ఏర్పాట్లు చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతికుమారి...
- ధాన్యం సేకరణ,ఇంటింటి సర్వే పురోగతిపై సమీక్ష...






**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,నవంబర్ 13 :**

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ నెల 17, 18వ తేదీలలో జరుగనున్న గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. రాష్ట్ర డీజీపీ జితేందర్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి సీ.ఎస్ శాంతికుమారి బుధవారం సాయంత్రం ఆయా జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. గ్రూప్-3 పరీక్షల సన్నద్ధతతో పాటు వరి ధాన్యం సేకరణ,పట్టి కొనుగోళ్లు,ఇంటింటి కుటుంబ సర్వే తదితర అంశాల పురోగతిపై ఆయా జిల్లాల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా గ్రూప్-3 ఎగ్జామినేషన్ నిర్వహణ కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లు, అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనల గురించి చైర్మన్ మహేందర్ రెడ్డి తెలియజేశారు.నవంబర్ 17న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని, ఆ మరుసటి రోజైన 18వ తేదీన మధ్యాహ్నం సెషన్ లో పరీక్ష ఉంటుందని వివరించారు.బయో మెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా చూడాలన్నారు.ఉదయం పరీక్షకు సంబంధించి 9.30 గంటల వరకే పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని, అనంతరం గేట్లు మూసివేయాలని, మధ్యాహ్నం పరీక్షకు సంబంధించి 2.30 తరువాత ఎవరినీ లోనికి అనుమతించకూడదని స్పష్టం చేశారు.చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు.పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్,పుస్తకాలు,ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని,ఈ మేరకు ప్రతి కేంద్రం వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో,పారదర్శకంగా,సజావుగా జరిపించాలని చైర్మన్ సూచించారు.ప్రశ్నపత్రాల లీకేజీలు,మాల్ ప్రాక్టీస్ వంటి వాటికి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రశ్న పత్రాలు,ఇతర పరీక్షా సామాగ్రిని పోలీసు బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్ నుండి ఎగ్జామినేషన్ సెంటర్స్ కు తరలించాలన్నారు.పరీక్షా కేంద్రం లోనికి ఇతరులు ఎవరిని అనుమతించకూడదని,పరీక్షా సమయం ప్రారంభం నుండి ముగిసేంత వరకు పరీక్ష కేంద్రం నుండి అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లు కూడా బయటకు వెళ్లకూడదని చైర్మన్ స్పష్టం చేశారు.ఎలాంటి పొరపాట్లు,ఆరోపణలకు తావులేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.దివ్యంగులైన అభ్యర్థులు తమకు బదులుగా ఇతరులచే పరీక్ష రాసేందుకు అనుమతి కోరిన చోట,అలాంటివారు ఇంటర్మీడియట్ కంటే తక్కువ విద్యార్హత కలిగిన వారితోనే పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందని,తమవెంట వైకల్యం ధృవీకరించే సర్టిఫికెట్ తేవాలని స్పష్టం చేశారు.ఈసారి కొత్తగా అమలులోకి వచ్చిన నిబంధనను అనుసరిస్తూ స్క్రైబ్ లను పరీక్షకు 24 గంటల ముందు దివ్యంగులైన అభ్యర్థులతో పరిచయం చేయించాలని సూచించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థులంతా సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడిపించాలని,ప్రతి పరీక్షా కేంద్రంలోనూ డ్యూయల్ డెస్క్ టేబుళ్లు,తగినంత వెలుతురు,సరిపడా లైటింగ్,తాగునీరు,టాయిలెట్ ఇత్యాది వసతులు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని,నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని సూచించారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ,పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసిఉంచేలా చర్యలు చేపట్టాలని,అన్ని కేంద్రాల వద్ద మహిళా పోలీసు సిబ్బందిని సైతం నియమించాలని అన్నారు.చీఫ్ సూపరింటెండెంట్లు,డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు,అబ్జర్వర్లు,సిట్టింగ్ స్క్వాడ్,ఫ్లయింగ్ స్క్వాడ్ తదితరులకు పరీక్షల నిర్వహణ తీరు, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు వీలుగా శిక్షణ తరగతులు నిర్వహించాలని సూచించారు. అన్ని కేంద్రాలలోనూ సీ.సీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగుతాయని, తమ కార్యాలయం కంట్రోల్ రూమ్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా పరీక్ష కేంద్రాల నిర్వహణ తీరును పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం వరి ధాన్యం సేకరణపై సమీక్ష జరుపగా,జిల్లాలో ఈసారి పెద్దఎత్తున 670 కు పైగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సీ.ఎస్ కు వివరించారు.బుధవారం సాయంత్రం నాటికి ఆయా కేంద్రాలకు రైతులు 2.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తీసుకురాగా, అందులో 1.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని తెలిపారు.ప్రతిరోజు కొనుగోలు కేంద్రాల ద్వారా జిల్లాలో సగటున 16 వేల నుండి 20 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం సేకరణ జరుగుతోందని అన్నారు. నిర్ణీత గడువులోపు రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగేలా వెంటదివెంట టాబ్ ఎంట్రీలను చేయిస్తున్నామని తెలిపారు.ధాన్యం సేకరణకు సంబంధించి ఎలాంటి సమస్యలు లేవని,కొనుగోలు కేంద్రాల ద్వారా ఈ సీజన్లో సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుని, తదనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని వివరించారు.కాగా,ధాన్యం కోతలు జరిపే సమయంలోనే ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లను తప్పనిసరిగా వినియోగించేలా హార్వెస్టర్ల యజమానులకు సూచించాలని, ప్రతి కేంద్రంలో ధాన్యం ఆరబెట్టే యంత్రాలను అందుబాటులో ఉంచుతూ, ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సీ.ఎస్ శాంతికుమారి కలెక్టర్లకు సూచించారు. కలెక్టర్లతో పాటు ఇతర జిల్లా అధికారులందరూ క్షేత్రస్థాయి పర్యటనల సందర్భంగా విధిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి వాటి పనితీరును పరిశీలించాలని తెలిపారు. అదేవిధంగా పత్తి కొనుగోళ్లను కూడా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత జిల్లాల కలెక్టర్లకు సూచించారు. సామాజిక, ఆర్థిక,రాజకీయ స్థితిగతుల విశ్లేషణకై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేను గడువులోపు పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి సమగ్ర వివరాలు సేకరించేలా చూడాలన్నారు.సర్వే వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసేందుకు అవసరమైన మేర కంప్యూటర్ సిస్టంలను సిద్ధం చేయాలని అన్నారు.నవంబర్ 16 నుంచి డేటా ఎంట్రీ ప్రారంభించాలని సిఎస్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో నిజామాబాద్ జిల్లా నుండి రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేంద్ర మోహన్,అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్,డీఆర్డీఓ సాయాగౌడ్,సీపీఓ మల్లికార్జున్,అదనపు డీసీపీలు కోటేశ్వర్ రావు, బస్వారెడ్డి, కిషన్,డీఎస్ఓ అరవింద్,సివిల్ సప్లైస్ డీఎం రాజేశ్వర్,డీసీఓ శ్రీనివాస్,డీఏఓ వాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ధెగ్లూర్ నియోజకవర్గంలో ప్రచార జోరు పెంచిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు







**కబురు న్యూస్, దేగ్లూరు, నవంబర్ 13**

మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ దేగ్లూరు నియోజకవర్గంలో గ్రామ గ్రామాన గడపగడపకు కాంగ్రెస్ అభ్యర్థి నివర్తి రావుకు మద్దతుగా ప్రచార జోరు పెంచారు. బుధవారం బిలోలి తాలూకాలోని సుల్తాన్ పూర్, హరినాడ్ ,నాగిని, మాచనూర్ గజ్ గావ్ గ్రామాలలో స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ కేవలం మతాన్ని అడ్డుపెట్టుకుని ఓట్లు అడుగుతుందని ప్రజలు ఆలోచించి మంచి నాయకుడైన కాంగ్రెస్ అభ్యర్థి నివర్తి రావును భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సబ్ కలెక్టర్ చేతుల మీదుగా అయ్యప్ప స్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ...



**కబురు న్యూస్,బోధన్ నవంబర్13..**





బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గల అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని బుధవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహసీల్దార్ విఠల్ ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు పళ్లెంపాటి శివన్నారాయణ మాట్లాడుతూ అయ్యప్ప మాలదారుల, భక్తుల సౌకర్యార్థం బుధవారం నుండి నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, చేపట్టే అన్నదాన బిక్ష కార్యక్రమం జనవరి 7వరకు నిరంతరాయంగా కొనసాగిస్తామన్నారు. ఆలయంలో 14ఏళ్లుగా నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అన్నదానం చేయాలనుకునే భక్తులు, దాతలు 51,000రూపాయలు చెల్లిస్తే శాశ్వత నిత్యాన్నదాన బిక్ష కార్యక్రమంలో వారి పేరు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. పళ్లెంపాటి శ్రీధర్ దాత సహకారంతో మొదటి రోజు అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ముందుగా అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ కార్యదర్శి చక్రవర్తి, కోశాధికారి కొయ్యాడ శ్రీనివాస్, పావులూరి వెంకటేశ్వరరావు, ఆలయ అర్చకులు సంతోష్ శర్మ, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ కు నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే



ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించిన నాయకులు





**కబురు న్యూస్, మద్నూర్, నవంబర్ 13**

మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా సౌజన్య ఐయిల్వార్ రమేష్ ను ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో బుధవారం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తన సతీమణి తోట అర్చనతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య ఇంటికి వెళ్లి నియామక పత్రాన్ని అందజేశారు. వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ తో పాటు 16 మంది సభ్యులతో కూడిన నూతన పాలకమండలిని ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంత్ రావు దంపతులను మార్కెట్ కమిటీ చైర్మన్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట వ్యవసాయ మార్కెట్కు మూడు రోజుల సెలవు

**కబురు న్యూస్, ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 13**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ జమ్మికుంట ఇల్లందకుంట వీణవంక కమలాపూర్ మొగుళ్ళపల్లి ఓదెల మండలాల వినియోగదారులకు రైతులకు , వ్యాపారులు, అడ్తి దారులు, దడవాయి హమాలీ కార్మికులు, చాటవాల , సడెం) తెలియ జేయునది ఏమనగా !తేదీ 15-11-2024 శుక్రవారం రోజున - గురునానక్ జయంతి మరియు కార్తీక పౌర్ణమి సెలువు. తేదీ 16-11-2024 శనివారం రోజున వారాంతపు సెలవు. తేదీ 17-11-2024 ఆదివారం రోజున సాధారణ సెలవు. వరుసగా 3 రోజుల పాటు మార్కెట్ కు సెలవులు ప్రకటించటం జరిగింది. కావున మార్కెట్ కమిటి వినియోగదారులు గమనించగలరు.

# గీతా కార్మికుడిని పరామర్శించిన జక్కే వీరస్వామిగౌడ్

**కబురు న్యూస్, ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 13**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం లోని విలాసాగర్ గ్రామానికి చెందిన గీతా కార్మికుడు ముంజాల సదయ్య గౌడ్ తాటి చెట్టుపై నుండి పడి శనివారం రోజున తీవ్రగాయలై ఎడమచేయి విరిగినది.హాస్పటల్ నుండి ఇంటికి రాగ అతన్ని పరామర్శించిన సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అద్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ మాట్లాడుతు రాష్టంలోని గీతా కార్మికులందరికి కాటమయ్య రక్షణ కవచాలు ప్రభుత్వం అందించి గీతా కార్మికుల ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ విషయంలో బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ చూపాలని వీరస్వామిగౌడ్ డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్టంలో అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న చెట్టుమిడికెళ్లి పడిన గీతా కార్మికులకు ఎక్సగ్రేషియా రాక ఎదిరి చూస్తున్నారని త్వరగా ఎక్సగ్రేషియా అందించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని వీరస్వామిగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. గీతా కార్మికున్ని పరామర్శించిన వారిలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొమ్మిడి గణపతిరాజ్ గౌడ్ విలాసాగర్ గౌడ సంఘము ఉపాధ్యక్షులు ముంజాల చెన్నయ్య గౌడ్ పాల్గొన్నారు

## హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపి సభ్యత్వ నమోదులో పార్టీ శ్రేణులకు ఉత్సాహ పరుస్తూ సభ్యత్వాన్ని పరుగులు పెట్టేలా

**కబురు న్యూస్, ఖమ్మంనవంబర్ 13:-**
నేటివరకు రిపిరల్ కోడ్ లో 9999 మార్క్ చేరుకున్న JSR గారు! బిజెపి సభ్యత్వ నమోదు 2024 మహా యజ్ఞంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి (JSR) గారు తన యొక్క రిఫరల్ కోడ్ లింక్ పై 9999 మార్క్ చేరుకున్నారు ఈ మహా యజ్ఞంలో పాలుపంచుకున్న హుస్నాబాద్ నియోజకవర్గ వివిధ బాధ్యతల్లో ఉన్న నాయకులకు పార్టీ ప్రతిఒక్కరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఇదే ఉత్సహంతో మరో రెండు మూడు రోజులు పనిచేసి సభ్యత్వ నమోదు యజ్ఞాన్ని పూర్తిచేయాలని కోరుతూ సభ్యత్వ నమోదులో ఎంతో ఉత్సాహంతో పని చేసి నా రిపిరల్ కోడ్ లో 9999 మార్క్ కు చేర్చిన ప్రతి కార్యకర్తకు సభ్యత్వం పొందిన ప్రతి సభ్యునికి JSR కృతజ్ఞతలు తెలిపారు

## శ్రీ రక్ష హాస్పిటల్ మెగా ఉచిత క్యాంప్



**కబురు న్యూస్, ఖమ్మం నవంబర్ 13:-**
జైడాస్ లైఫ్ సెన్సెస్ సహకారంతో 7000/- రూపాయల విలువ గల అత్యాధునిక ఫైబ్రో స్కాన్ క్యాంప్‌ను ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్కాన్ క్యాంప్ ద్వారా కాలేయం (లివర్) సంబంధిత సమస్యలను, ముఖ్యంగా లివర్ డామేజ్‌ను గుర్తించడానికి అనువుగా ఉన్న ఫైబ్రో స్కాన్ పరీక్షను ఉచితంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా దాదాపు 500 మంది పాల్గొని తమ లివర్ ఆరోగ్య స్థితిని తెలుసుకొని, వారికి అవసరమైన వైద్యసలహాలను పొందడం జరిగింది. ప్రజలకు ఇలాంటి సమగ్ర ఆరోగ్య పరీక్షలను ఉచితంగా అందించడం ద్వారా శ్రీ రక్ష హాస్పిటల్ అనేక ఇతర హాస్పిటల్స్‌కు ఆదర్శప్రాయంగా నిలుస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు లివర్ ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడంతో పాటు, ముందస్తుగా ఎలాంటి ఆరోగ్య సమస్యలను గుర్తించి తగిన చికిత్స తీసుకునే విలువుంది, డా గోంగూర వెంకటేశ్వర్లు (జీ వీ), డా గార్లపాటి వెంకటేష్, డా షేక్ ఏడుకొండలు, డా కాశి విశ్వనాథ్ మరియు డా కన్నేటి సతీష్ పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన JSR



**కబురు న్యూస్, భీమదేవరపల్లి నవంబర్ 13:-**
భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు దార్న సరిత శ్రీనివాస్ ల కుమార్తె సౌమ్య లవన్ కుమార్ ల వివాహానికి భీమారంలోని పొద్దుటూరి గార్డెన్స్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు JSR గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు

## గుండెపోటుతో సిపిఐ సీనియర్ సభ్యురాలు మృతి - నివాళులర్పించిన జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

**కబురు న్యూస్,ఖమ్మం రూరల్ నవంబర్ 13 :-**
– ఖమ్మం రూరల్ మండలం కామంచికల్లు గ్రామానికి చెందిన సిపిఐ సానుభూతిపరాలు బొప్పి ముత్తమ్మ(65) గుండెపోటుతో బుధవారం ఇంటి వద్ద మృతి చెందింది. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి ఎర్ర జెండా కప్పి పూలమాలు వేసి నివాళులర్పించారు. మృతురాలికి భర్త, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు శోభన్ బాబు ప్రస్తుతం సిపిఐ జనసేవదళ్ సభ్యుడిగా పనిచేస్తుండగా ... కుటుంబం సభ్యులుగా కొనసాగుతుంది. నివాళులర్పించిన వారిలో జిల్లా నాయకులు తాటి వెంకటేశ్వర్లు సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బొప్పి గాంధీ, బొప్పి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్ష కేంద్రాన్ని వెంటనే అందుబాటులోకి తేవాలి - మర్కంటి ఎగోండ

**కబురు న్యూస్, గజ్వేల్ నవంబర్ 13,**
గజ్వేల్ లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో అధునాతనమైన భూసార పరీక్ష కేంద్రం నిర్మించినప్పటికీ ఈరోజు వరకు కూడా రైతులకు అందుబాటు లోకి రాలేదని సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మర్కంటి ఏగొండ అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బిజెపి నాయకులు గజ్వేల్ పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో ధాన్యాన్ని పరిశీలించిన అనంతరం మార్కెట్ యార్డ్ లో నిర్మించిన భూసార పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విడుదల చేసిన 82 లక్షల 20 వేల నిధులతో అధునాతన భూసార పరీక్ష కేంద్రాన్ని నిర్మించినప్పటికీ అది ఈరోజు వరకు వృధాగా ఉండిపోయిందని అన్నారు. గజ్వేల్ ప్రాంతంలో అత్యధికంగా 100కు పైగా ఫర్టిలైజర్స్ ఉన్నాయని అందులో ఏ ఒక్క ఫర్టిలైజర్ షాప్ లో కూడా ఆర్గానిక్ మందులు లేవని అన్నారు. భూసార పరీక్షలు నిర్వహించేందుకు డిసెంబర్ నెల, మే నెలలో మాత్రమే సాధ్యమవుతుందని కావున ప్రభుత్వం భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు మేలు చేయాలని సూచించారు. వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని,సన్న వడ్లకు బోనస్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్,బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్,నాయకులు ఉప్పల మధు సుధన్, పెండ్యాల శ్రీనివాస్, అరవింద్, నాయిని సందీప్, విజయ్, వెంకట్, హరి, నవీన్, పంజా బాలు, నరసింహ, దువ్వల రాజు, తదితరులు పాల్గొన్నారు

# నేటి తరానికి కాళోజీ పోరాటపటిమ స్ఫూర్తి - మాజీ ఎంపీ నామ



**కబురు న్యూస్, ఖమ్మం నవంబర్ 13 –**
తెలంగాణ సంస్కృతి, సాహిత్య చరిత్రలో చిరస్మరణీయమైన కవి, రచయిత, ఉద్యమకారుడు, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆయన సేవలను స్మరించుకుంటూ బుధవారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేసారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని భావితరాలకు పోరాట స్ఫూర్తిని నింపారని, తెలంగాణ ప్రజల మనసు గెలుచుకున్న మహామనిషి కాళోజీ అని, జీవితమంతా ప్రజా సంక్షేమానికే అంకితమయి, నిరంతరం తెలంగాణ సాధన కోసం తపించారన్నారు. ఆయన రచనల ద్వారా మనకు అందించిన సందేశం అనితర సాధ్యమని, ఆయన జీవితమంతా స్ఫూర్తి కలిగించేదన్నారు. కాళోజీ ప్రజల బాధలను అక్షరాల్లో ప్రతిబింబించి సామాజిక స్పృహకు నాంది పలికారని, కాళోజీ కవిత్వం, ఉద్యమ స్ఫూర్తి నేటితరం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని నామ నాగేశ్వర రావు తెలిపారు. ఆయన రచనలు సామాన్య జనానికి ఆశ్రయంగా, ఉద్యమకారులకు ధైర్యంగా నిలిచాయన్నారు. ఆయన చూపించిన ప్రజాస్వామ్య విలువలు, సమానత్వ దృక్పథం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తాయి అని కొనియాడారు. తెలంగాణ భాష, సంస్కృతి, ఆచారాలు కాళోజీ గారి కలంలో వెలుగొందాయిని, ప్రజాస్వామ్య లక్ష్యాల సాధన కోసం ఆయన చేసిన తపన అనిర్వచనీయమైంది. ఆయన కవిత్వం ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తూ, తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన ఘనత కాళోజీదే అని నామ నాగేశ్వర రావు పేర్కొన్నారు. కాళోజీ గారి రచనలు భావి తరాలకు స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన సత్యం, ధైర్యం, సమానత్వం పట్ల ప్రేమ ఇవన్నీ తెలంగాణ భవిష్యత్తుకు మార్గదర్శకంగా ఉంటాయన్నారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రం లోని వైద్య విశ్వవిద్యాలయానికి కాళోజీ పేరు పెట్టారని, వరంగల్‌లో కాళోజీ కళాకేంద్రాన్ని నిర్మించినట్లు ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు.

# జాతీయస్థాయి క్రీడా పోటీలలో సత్తా చాటిన మౌంట్ ఫోర్ట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు.




**కబురు న్యూస్, ఖమ్మం నవంబర్ 13 :-**
ఇటీవలే విజయవాడలో ఎన్.ఎస్.ఎం.స్కూలులో జాతీయస్థాయిలో జరిగిన వివిధ రకాల క్రీడా పోటీలలో ఖమ్మం నుండి మౌంట్ ఫోర్ట్ హై స్కూల్ విద్యార్థిని , విద్యార్థులు పాల్గొనడం జరిగింది . వ్యక్తిగత పోటీలో డిస్కస్ త్రో విభాగంలో పదో తరగతి విద్యార్థి డి.ఉమా మహేష్ ప్రథమ స్థానములు నిలచి స్వర్ణ పథకాన్ని సాధించాడు . తదుపరి కోకో లో 12 మంది విద్యార్థులు టీమ్ గా ఏర్పడి తృతీయ స్థానాన్ని చేజిక్కించుకొని కప్పును పొందారు . ఈ క్రీడా పోటీలకు విజయవాడ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ ముఖ్య అతిథిగా విచ్చేసి గెలుపొందిన వారికి పథకాలను అందజేశారు . ఖమ్మం మౌంట్ ఫోర్ట్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రెవరెండ్ బ్రదర్ జాన్ పాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జోష్ పాల్గొని క్రీడాకారుల విజేతలను అభినందించారు . విద్యార్థులలో సోదర భావాన్ని పోటీ తత్వాన్ని జాతీయవాదాన్ని పెంపొందించడానికి మౌంట్ ఫోర్ట్ విద్యాసంస్థ తమ విద్యార్థులకు జాతీయస్థాయిలో ప్రతి రెండు సంవత్సరములకు పోటీలను నిర్వహిస్తామని తెలిపారు . ఈ పోటీలలో పాఠశాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు .

## గణపతి ఆలయ నిర్మాణానికి రూ. 50 వేలు విరాళమిచ్చిన కొప్పుల చంద్రశేఖర్



**కబురు న్యూస్, ఖమ్మం నవంబర్ 13 :-**
రామన్నపేటలోని మారుతీ నగర్ లో స్వయంభు శ్రీ విజయ గణపతి మందిరం నిర్మాణానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రూ.50 వేల విరాళం ఇచ్చి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. బుధవారం శ్రీ విజయ గణపతి మందిరం శంకుస్థాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈ మేరకు ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులకు రూ. 50 వేలు అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరమని.. విఘ్నాలు తొలగించే ఆ వినాయక ఆలయ నిర్మాణానికి తన వంతుగా సాయం చేసే అవకాశం రావడం అదృష్టమని అన్నారు. భవిష్యత్తులోనూ తన సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు దిద్దుపూడి వెంకటేశ్వరరావు, నిరంజన్, నాయకులు నరేష్, సుదీర్, శ్రీనివాసరావు, వాస్తు సిద్ధాంతి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో ఖమ్మం మహిళ కు కిలక బాధ్యతలు !



**కబురు న్యూస్, ఖమ్మం. :-**
ఖమ్మం నగరానికి చెందిన రామసహాయం బుచ్చిరెడ్డి, నిర్మల దంపతుల కుమార్తె రామసహాయం రాధిక అమెరికాలోని కొలంబస్‌లో ఉంటూ ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో డైరెక్టర్‌గా పని చేస్తున్నారు.కాగా, రాధికను అమెరికాలో ఒహాయో రాష్ట్ర మైనార్టీ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ అడ్వయిజరీ బోర్డు సలహాదారుగా నియమిస్తూ రాష్ట్ర గవర్నర్ మైక్ డివైన్ శనివారం ఉత్తర్వులు ఇచ్చారని ఆమె తండ్రి బుచ్చిరెడ్డి తెలిపారు.రాధికకు మహబూబాబాద్ జిల్లా బయ్యారం గ్రామానికి చెందిన రఘురాంరెడ్డితో 2006లో వివాహం జరగగా, ఆయనతోపాటు అమెరికా వెళ్లారు. అక్కడ ఓ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఇంజనీర్‌గా చేరి అంచెలంచలుగా కంపెనీలో డైరెక్టర్ స్థాయికి చేరుకున్నారు. 2009 నుంచి వివిధ కంపెనీల్లో ఉన్నత హోదాల్లో పనిచేస్తూ గుర్తింపు తెచ్చుకోవడంతో రాధికకు ఈ అవకాశం వచ్చిందని బుచ్చిరెడ్డి తెలిపారు. 2026 వరకు అమె ఈ పదవిలో కొనసాగుతారని చెప్పారు.

## ముమ్మరంగా "సిపిఐ"సభ్యత్వాల సేకరణ



– పొన్నెకల్లు గ్రామంలో సభ్యుల నుంచి స్వీకరించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

**కబురు న్యూస్, ఖమ్మం రూరల్ :-**
భారత కమ్యూనిస్టు పార్టీ( సి.పి.ఐ) శత వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం ఖమ్మం రూరల్ మండలంలో ముమ్మరంగా సాగుతుంది. ఇందులో భాగంగా బుధవారం పొన్నెకల్లు గ్రామంలో పార్టీ సభ్యుల నుంచి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ సభ్యత్వాలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తాడిత, పీడిత ప్రజల పక్షాన అండగా నిలుస్తున్న సిపిఐ పార్టీలో సభ్యునిగా కొనసాగడం ఎంతో అజరామరమైన ఘట్టంగా పేర్కొన్నారు. బూర్జ్వా పార్టీలో సభ్యత్వాలు వ్యాపార ధోరణిలో ఉంటాయని, కానీ కమ్యూనిస్టుల సభ్యత్వం సమాజంలో ఉన్నతికి దోహదం చేస్తుందన్నారు. కావున సిపిఐ పార్టీ సభ్యులుగా చేరాల్సిందిగా లౌకిక వాదులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తేలపూడి కిషన్ రావు, రాము, నరేష్, కోటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యం పోసిన రైతులకు రోడ్డు ప్రమాదం గురించి అవగాహన కల్పించిన గజ్వేల్ సిఐ బి సైదా

**కబురు న్యూస్, గజ్వేల్ నవంబర్ 13,**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం లో ముట్రాజ్ పల్లి రోడ్డుపై బుధవారం రోడ్డులో కొంతమంది రైతులు రోడ్డుపై దాన్యం పోసి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారని సమాచారం రాగా రోడ్డుపై అరబోసిన వడ్లను సంఘటన స్థలానికి వెళ్లి సంబంధిత రైతులతో మాట్లాడి రోడ్డుపై దాన్యం పోయవద్దని అవగాహన కల్పించారు ఈ సందర్భంగా గజ్వేల్ సిఐ బి సైదా మాట్లాడుతూ రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల మరణానికి కారణం కావొద్దు,రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోవుచున్నారు. బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలి, నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దు, రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చనిపోవడం జరుగుతుంది.రోడ్లపై ధాన్యం పోయవద్దని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# బిజెపి బి ఆర్ఎస్ పార్టీలు బీసీలకు ద్రోహం చేస్తున్నాయి



**కబురు న్యూస్, మంచిర్యాల నవంబర్ 13**

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర కుల గణన సర్వే ని అడ్డుకుంటున్న టిఆర్ఎస్, బిజెపి పార్టీలు బీసీలకు అన్యాయం చేస్తున్నాయని,అగ్రకులాల పేదల పేరిట ఉద్యోగ, అవకాశాలలో దోపిడీ చేస్తున్న ఈడబ్ల్యూఎస్ పది శాతం రిజర్వేషన్ రద్దు చేయాలని బీసీ ఐక్యవేదిక ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి మనోహర్అన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలనే డిమాండ్ మేరకు ఈ రాష్ట్రంలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారము కులగణన చేయాలని నిర్ణయించి ఈనెల 6 నుండి ప్రభుత్వము ప్రారంభించడం జరిగింది. బీసీల మీద ప్రేమ లేని బిజెపి బిఆర్ఎస్ పార్టీలు ఈ కులగణ ను అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాయని,కల్లబొల్లి కబుర్లు చెప్పి బీసీలను మాయమాటలు చెప్పి మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాయని,. దేశవ్యాప్తంగా కుల గణ ను స్వాతంత్రం రాకముందు జరిగిన లెక్కలు ఈ దేశంలో బీసీల లెక్కలుగా పరిగణింపబడుతుంది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వచ్చి దేశవ్యాప్తంగా కుల జన గణన చేసి దేశవ్యాప్తంగా ఉన్న కులాల పరిస్థితి సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎట్లా ఉందో మొత్తంగా తెలుసుకోవడానికి చేస్తున్న ప్రయత్నాన్ని బీజేపీ ప్రభుత్వం అడ్డుకోవడం అంటే మెజార్టీగా ఉన్న బీసీ హిందువులను అన్యాయం చేయడమే అవుతుందని బీసీ ఐక్యవేదిక భావిస్తుందిఅని అన్నారు . ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిపక్షం లో వున్నా బి ఆర్ ఎస్ ప్రభుత్వం బీసీ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మేలును శంకించకుండా తమ వంతుగా సూచనలు సలహాలు ఇచ్చి బీసీల అభ్యున్నతి కోసం పాటుపడాలని బీసీఐకే వేదిక కోరుకుంటుందని లేని పక్షంలో బీసీఐకే వేదిక తరఫున బిజెపి బీఆర్ఎస్ పార్టీలను ఎండగడుతూ ప్రజల్లో చైతన్యం తేవడం జరుగుతుందనిఅన్నారు. ఈ దేశంలో 10% లేని అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించుకోనికి బీసీ ఎస్టీ ప్రజలకు రావాల్సిన ఉద్యోగాలను కొల్లగొడుతున్నయి. బీసీ ప్రజలారా, నిరుద్యోగులారా యువజనులారా ఈ ప్రభుత్వాలు మనకు మోసం చేస్తున్న విధానాన్ని వ్యతిరేకించాల్సిందిగా బీసీ ఐక్యవేదిక మిమ్మల్ని అందరిని కోరుతుంది. ఈ సమావేశంలో బీసీ ఐక్యవేదిక సీనియర్ నాయకులు రంగు రాజేశం, బీజా ఐక్యవేదిక మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు అంజన్న, బీసీ ఐక్య వేదిక జిల్లా యువజన అధ్యక్షులు పెద్దల చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్ల పొదల్లో ఆడ శిశువు



**కబురు న్యూస్, కొండపాక నవంబర్ 13,**

సిద్దిపేట జిల్లా దారుణం చోటుచేసుకుంది దుద్దెడ గ్రామ శివారులో చెట్ల పొదల్లో అప్పుడే పుట్టిన శిశువును గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లారు ఆడ శిశువు కేకలు విన్న స్థానికులు తాజా మాజీ సర్పంచ్ మహాదేవకు సమాచార అందించారు మహాదేవ్ 108 సమాచారం అందించారు ఘటన స్థలానికి చేరుకున్న కొండపాక "108"సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ మల్లేష్ హుటాహుటిన ఘటన ప్రాంతానికి వెళ్లి పాపను అంబులెన్సు లోకి తరలించి పాపను పరీక్ష చేసి చూసిన మెడికల్ టెక్నీషియన్ మహేందర్ వెంటనే '108' కాల్ సెంటర్ లో వున్నా డాక్టర్ దుర్గాప్రసాద్ సమాచారం అందించి అతడి సలహాలు మరియు సూచనలు పాటిస్తూ పాపకు జాగ్రత్తగా అంబులెన్సు లో ప్రాథమిక చికిత్స అందిస్తూ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఆసుపత్రిలో వున్నా డ్యూటీ డాక్టర్ గ్రీష్మ మరియు ఆసుపత్రి సిబ్బంది సమక్షంలో పాపను సురక్షితంగా అప్పగించటం జరిగింది. చికిత్స చేసిన అనంతరం పాప సురక్షితం గా ఉండంతో వైద్య సేవలు అందిస్తున్నారు

## ఆదర్శ ఆటో నగర్ స్థలాన్ని సందర్శించిన ఇండస్ట్రియల్ మేనేజర్ ప్రకాశం



**కబురు న్యూస్, జనగాం జిల్లా**

జనగామ జిల్లాలోని కార్మికులు మెకానికులు వెల్డింగ్ కార్మికులు ఎలక్ట్రికల్ కార్మికులు రోడ్లమీద పనిచేసుకుంటూ కిరాయిలు కట్టుకోవాలే ని స్థితిలో ఉన్న తరుణంలో ప్రభుత్వం అధికారులు ఆదర్శ ఆటో నగర్కు 10 ఎకరాల భూమిని సాంక్షన్ చేసింది ఈ భూమిని ఈరోజు ఇండస్ట్రియల్ మేనేజర్ ప్రకాశం అలాగే ఏఈ అజయ్ సర్వేర్ ఉమేష్ సందర్శించి ఈ భూమి కార్మికులకు ఉపయోగపడుతుందని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆదర్శ ఆటో నగర్ అధ్యక్షులు సాంబయ్య ఉపాధ్యక్షులు నల్ల ఆమోసు చెడ్డిని భాస్కర్ వెల్డింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బోట్ల శేఖర్ ఎలక్ట్రిషన్ అధ్యక్షులు ఎండి అబ్బు టాటా ఏసీ మెకానిక్ అధ్యక్షులు ఎండి అంజద్ ఎండి గౌస్ భాయ్ తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్ దమ్ము, ధైర్యం ఉంటే

## - మోడీకి వ్యతిరేకంగా మహారాష్ట్రలో ప్రచారం చేయ్..

- ఫార్ములా ఈ రేస్ కేసు భయం పుట్టే ఢిల్లీకి పరుగులు.
- దాన్నుంచి తప్పించుకునేందుకే కేంద్ర మంత్రి అమిత్ షా ప్రాపకానికి తంటాలు..
- అధికారం పోయినా పొగరు వంగలే ..
- అమృత్ టెండర్లు బీఆర్ఎస్ హయంలోనివే ..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శిస్తే సహించేది లేదు..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



**కబురు న్యూస్, కరీంనగర్ నవంబర్ 13 :**

తెల్లారి లేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విషం చిమ్మడం మాజీమంత్రి కేటీఆర్ కు అలవాటుగా మారిందని, ఈ పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు హెచ్చరించారు. బుధవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్ దమ్ము, ధైర్యం ఉంటే మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రధాని మోడీకి వ్యతిరేకంగా ప్రచారం చేయాలని సవాల్ విసిరారు. ఆ దమ్ము లేకనే మహారాష్ట్రలో కాంగ్రెస్ కు ఓటు వేయొద్దని కేటీఆర్ చెబుతున్నారని, అంటే బిజెపితో వారికి లాలూచీ ఉందన్న విషయం స్పష్టంగా బయటపడు తున్నదని పేర్కొన్నారు. చివరికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన శరత్ పవర్ తరఫునైనా మహారాష్ట్రలో ప్రచారం చేయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం, లోక్ సభ ఎన్నికల్లో సీట్లు కోల్పోయినా వారిలో పాయచిత్తం కనిపించడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ నేతల నాటకాలన్నీ ప్రజలు గమనిస్తున్నారని, అధికారం కోల్పోయినా వారి పొగరు వంగలేదని మండిపడ్డారు. ఉనికిని చాటుకునేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వంపై నిత్యం విమర్శలు చేస్తూ పబ్బం గడుపుతు న్నారని ఎద్దేవా చేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే రోల్ మోడల్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీర్చిదిద్దుతుంటే, బీఆర్ఎస్ నేతలు దీన్ని ఒర్వడం లేదని విమర్శించారు. ప్రజల్లో ఎక్కడ తమ ఉనికి కనపడకుండా పోతుందనే భయంతోనే ఇలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ తెచ్చింది అసలైన ఫార్ములా ఈ కాదని అది పెద్ద బోగస్ అని రాజేందర్ రావు ఆరోపించారు. ఫార్ములా ఈ రేస్ కు 55 కోట్ల కేటాయింపు పై ఏసీబీ కేసు నమోదు, విచారణకు గవర్నర్ అనుమతి కోరడంతో కేటీఆర్ లో భయం పుట్టిందని మండిపడ్డారు. దాన్నుంచి తప్పించుకునేందుకే ఢిల్లీకి పరుగులు పెట్టారని పేర్కొన్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రాపకానికి నానా తండాలు పడుతున్నారని ఆరోపించారు. ఎన్ని నాటకాలు వేసినా కేసు నుంచి తప్పించుకోలేరని, చేసిన తప్పుకు శిక్ష అనుభవించి తీరాల్సిందేనని, అది నీడ ఎల్లప్పుడు వెంటాడుతూనే ఉంటుందని పేర్కొన్నారు. అమృత్ 2.0 టెండర్లలో అవినీతి గురించి కేటీఆర్ మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికే టెండర్లు ఖరారు అయ్యాయని స్పష్టం చేశారు. అమృత్ 2.0 పనులకు రీటెండర్ పిలిచేలా చేసిందే కేటీఆర్ అని మండిపడ్డారు. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడితే ప్రజల్లో ఉన్న పరువు పోవడం ఖాయమని వెలిచాల రాజేందర్ రావు పలికారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# నేడు విద్యుత్ అంతరాయం



**కబురు న్యూస్, గజ్వేల్ నవంబర్ 13,**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో గురువారం సబ్ స్టేషన్ లో ని మరమ్మత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ కు అంతరాయం కలుగుతుంది.కావున అహ్మదిపూర్ సబ్ స్టేషన్ పరిధి లోని గ్రామలైన అహ్మదిపూర్, పిడిచేడ్, కొల్గుర్, శేరిపల్లి,దిలాల్పూర్ విద్యుత్వినియోగదారులు మరియు రైతులు అందరు సహకరించగలరు అని విద్యుత్. ఏఈ సత్యం ప్రకటన తెలిపారు కావున ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ విద్యుత్ ఏ ఈ కోరారు

# దుబాయిలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులోని విశేషాల్ని పంచుకున్న డా. ముస్తాక్ అలీ

**కబురు న్యూస్, కొత్తపల్లి, నవంబర్ 13:**

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, లక్ష్ విద్యాసంస్థల అధినేత మరియు బహుముఖ రంగ నిపుణుడు డాక్టర్ ముస్తాఖ్ అలీ వారం రోజుల దుబాయ్ పర్యటనలో పాల్గొన్నారు. జి.ఈ.ఎస్.ఎస్ ( గ్లోబల్ ఎడ్యుకేషన్ స్కూల్స్ సిస్టం ) వారి ఆహ్వానాన్ని అందుకున్న ముస్తాఖ్ అలీ గారు "భవిష్యత్తులో విద్యా వ్యవస్థ నిర్వహణ ఎలా ఉండబోతుంది" అన్న అంశంపై నిర్వహించిన సదస్సులో పాల్గొన్నారు. ప్రస్తుతం వైద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మాత్రమే ఉపయోగించే రోబోటిక్స్ విధానాన్ని రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థకు సైతం అనుసంధానించి ఫలితాలు రాబట్టే దిశగా ఈ సదస్సులో చర్చలు జరిగాయి. ప్రస్తుతం ప్రపంచం దృష్టిని ఆకర్షించేది మరియు రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని ఏలేది ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్. ఈ కోణంలో చూస్తే రాబోయే దశకంలో విద్యా వ్యవస్థ రూపురేఖలు మారబోతున్నాయి. విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించే మూల్యాంకన పద్ధతులు కూడా మారతాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని ఆధారంగా చేసుకొని బోధనా పద్ధతులను కూడా రూపొందించాల్సి ఉంటుంది. దీనికి అనుగుణంగా ఉపాధ్యాయులే గాని, విద్యార్థులే గాని, తల్లిదండ్రులే గాని విద్యా వ్యవస్థలోని నూతన పంథాను ఆహ్వానించాలి.ప్రస్తుతం ఉన్న విద్యా వ్యవస్థ ఎలా ఉందంటే ఎక్కడో జరిగిన, ఎవరో కనిపెట్టిన, చూడని, పరిచయం కాని విషయాల గురించిన బోధన పాఠశాలల్లో కొనసాగుతోంది. ఇది ఎప్పటి నుంచో ఉన్న సాంప్రదాయ బోధన విధానం. పాఠ్యప్రణాళికలు కూడా అలాగే రూపొందించబడ్డాయి. దీనికి అదనంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని సరైన రీతిలో పాఠశాల స్థాయిలో పరిచయం చేసినట్లయితే ప్రతి ఒక్క పాఠశాల నూతన సాంకేతికతను సృష్టించే కర్మాగారంగా మారుతుంది. దీని ప్రకారం రేపటి ఆలోచన పరులైన విద్యార్థి తరాన్ని నిర్మించడం నేటి నుండే మొదలు కావాలి. ఇందులో స్థిరత్వాన్ని, అభివృద్ధిని, సృజనాత్మకతను సాధించే దిశగా ఈ సదస్సులో చర్చలు జరిగాయి. దుబాయ్ లోని ప్రముఖ పాఠశాలల యాజమాన్యాల మధ్య జరిగిన ఈ సదస్సులో






విద్యావ్యవస్థలో వారు అనుసరించే పద్ధతులు, విద్యార్థుల నుండి రాబడుతున్న ఫలితాలను గురించి పరస్పర చర్చలు జరగడంతో పాటుగా చైనా, యూ.కే. వంటి దేశాలలో అనుసరిస్తున్న విద్యావిధానాల పట్ల కూలంకుషంగా పరిశోధనలు జరిగాయి. సదస్సులో పాల్గొన్న లక్ష్ విద్యా సంస్థల అధినేత ముస్తాఖ్ అలీ గారు మాట్లాడుతూ... "గ్లోబల్ ఎడ్యుకేషన్ స్కూల్ సిస్టం ( జి.ఈ.ఎస్.ఎస్ ) వారు నిర్వహించిన ఈ సదస్సు విద్యావ్యవస్థలో నూతనత్వానికి నాంది పలికింది. ఇక్కడి ప్రముఖ పాఠశాలల యాజమాన్యాలు అనుసరిస్తున్న బోధన పద్ధతులు ప్రశంసనీయం. ఈ సదస్సులో ప్రదర్శించిన హ్యూమన్ రోబోస్ , క్వాద్రుపెడ్ బయోనిక్ స్పైడర్ రోబో, డాగ్ రోబోలు మరియు అడ్వెంచర్స్ ఫర్ ది నెక్స్ట్ జనరేషన్ అన్న అంశాలు ఆద్యంతం ఆసక్తికరంగా ఉన్నాయి. 2050 సంవత్సరంలో ఉండబోయే సాంకేతిక విద్యా ప్రపంచాన్ని నేడే దర్శించిన అనుభూతి కలిగింది. ఏ ఉన్నత విద్య కోసమో ఉద్యోగం కోసమో విదేశాలకు విద్యార్థులు వెళ్లడం ప్రస్తుతం చూస్తున్నాం. కానీ "విజన్ 2050" ప్రకారం విద్యను అభ్యసించడంలో దేశాల మధ్య ఎల్లలు చెరిగిపోయి పాఠశాల స్థాయి నుండే విదేశాటన మొదలయ్యే రోజులు వస్తాయి. రానున్న రోజుల్లో దుబాయ్ మరియు యూకే వంటి దేశాల్లో కూడా శాఖలను నెలకొల్పే దిశగా, డే కేర్ సెంటర్లను ప్రారంభించే ఆలోచనలతో, కార్యాచరణతో మా లక్ష్ విద్యా సంస్థ సిద్ధంగా ఉంది. అదీ కాక ఎడారి దేశమైన దుబాయ్ ఉపాధి విషయంలో యువతను ఆకర్షిస్తోంది. సోలార్ ఎనర్జీ, గ్రీన్ సిటీస్ వంటి నిర్మాణాల ద్వారా ఉత్తమ నగరాలను దుబాయ్ నిర్మిస్తోంది. ప్రపంచ నలుమూలల నుండి ఎంతోమంది ఉద్యోగం కోసం దుబాయ్ కి వచ్చి చక్కటి జీతాన్ని సంపాదిస్తున్న వారూ ఉన్నారు. ప్రస్తుతం మన దేశ యువతకు ఉన్న సమస్య ఉపాధి. దీనికై పరిష్కార మార్గాలని వెతికే దిశగా ఇక్కడి వ్యవస్థాపక విధానాలపై పరిశోధన చేయడం ద్వారా మన ప్రాంతంలోని యువతకు దారి చూపెట్టి సమాజానికి నా వంతు సహకారం అందించాలనుకుంటున్నాను. ఏ వ్యక్తి అయినా సరే వర్తమానంలోని అవకాశాలను అందిపుచ్చుకున్నట్లయితే వారు కచ్చితంగా విజేతలుగా నిలుస్తారు. కానీ వర్తమానంలోని పరిస్థితుల దృష్ట్యా భవిష్యత్తులోని పరిస్థితులను అంచనా వేసినట్లయితే తాను విజేతగా నిలవడంతో పాటుగా నలుగురికి ఉపయోగపడే బంగారు బాటను నిర్మించవచ్చు" అని డాక్టర్ ముస్తాక్ అలీ గారు తన వారం రోజుల పర్యటన అనుభవాలను పంచుకున్నారు.

# గ్రూప్-3 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కబురు న్యూస్, కరీంనగర్ నవంబర్ 13 :**



ఈ నెల 17, 18 తేదీల్లో జిల్లాలో గ్రూప్ 3 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.

గ్రూప్-3 పరీక్షకు విధులు కేటాయించిన అధికారులకు బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థులు నిర్ణీత సమయంలోగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఆలస్యంగా వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని అధికారులను ఆదేశించారు. విధులు కేటాయించబడిన అధికారులు ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఏర్పాట్లు పరిశీలించాలని అన్నారు. పరీక్ష నిర్వహించే తేదీల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు తగు చర్య తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ అధికారులు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అభ్యర్థుల రద్దీని దృష్టిలో ఉంచుకొని బస్సుల సంఖ్యను పెంచాలని ఆర్టీసీకి సూచించారు.

అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ విధులు కేటాయించిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. గుర్తింపు కార్డులను సరి చూసి అభ్యర్థులను పరీక్షకు అనుమతించాలన్నారు. అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు పరీక్ష కేంద్రాల్లో తగు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్-3 పరీక్ష నిర్వహణ ప్రాంతీయ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్, వరలక్ష్మి పాల్గొన్నారు.

# బహుబలి.2ని పుష్ప.2 బీట్ చేస్తుందా..?





కబురు సినిమా నవంబర్ 13..

ప్రస్తుతం పాన్ ఇండియా ప్రేక్షకులతో పాటు వరల్డ్ వైడ్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం పుష్ప 2. 2021లో వచ్చిన బ్లాక్ బస్టర్ మూవీ పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తుంది ఈ చిత్రం. అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తుంది. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా విడుదలకు ఇంకా నెల రోజులు కూడా లేదు అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. మరోవైపు ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా టీం కూడా ఫుల్ బిజీగా గడుపుతుంది. ఇప్పటికే ఇండియా వైడ్ భారీ ఈవెంట్‌లను ప్లాన్ చేసిన చిత్రబృందం బిహార్ రాజధాని పాట్నాలో పుష్ప 2 ట్రైలర్‌ను నవంబర్ 17న లాంఛ్ చేయనుంది. ఇదిలావుంటే.. ఈ సినిమా సృష్టించే రికార్డులపై ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి. కొందరు ఏమో ఈ సినిమా అమీర్ ఖాన్ నటించిన దంగల్ రికార్డును బద్దలు గొడుతుందని కామెంట్లు చేస్తుండగా.. మరికొందరు ఈ మూవీ ప్రభాస్ ఆల్‌టైం రికార్డు ఉన్న బాహుబలి 2 సినిమా కలెక్షన్లను బద్దలు కొడుతుందని కామెంట్లు పెడుతున్నారు. ఒకవేళ ఇదే జరిగితే అల్లు అర్జున్ పుష్ప2 సినిమాతో సరికొత్త రికార్డును సృష్టించనున్నాడు. ఎందుకంటే ఇప్పటివరకు అత్యధిక కలెక్షన్లు సాధించిన ఇండియన్ సినిమాలు చూసుకుంటే మొదటి స్థానంలో అమీర్ ఖాన్ నటించిన దంగల్ (రూ.2100 కోట్లు) ఉండగా.. రెండో స్థానంలో బాహుబలి 2(రూ.1800 కోట్లు) ఉంది. వీటి తర్వాత ఆర్ఆర్ఆర్(రూ.1300 కోట్లు), కేజీఎఫ్(రూ.1200 కోట్లు) చిత్రాలు ఉన్నాయి. పుష్ప పార్ట్ 1 చిత్రం ఇండియా వైడ్‌గా రూ.400 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ చిత్రంకు వచ్చిన పాపులారిటీ వలన ఇప్పుడు కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

# సందిప్‌రెడ్డి వంగా తో ప్రభాస్ మూవీ




కబురు సినిమా నవంబర్ 13..

గ్లోబల్ స్టార్ ప్రభాస్ యానిమల్ ఫేం సందీప్ రెడ్డి వంగాతో సినిమా చేయబోతున్నాడని తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ స్పిరిట్. కాగా సినిమా ఎప్పుడు మొదలవుతుందంటూ తెగ చర్చించుకుంటున్న అభిమానులకు క్లారిటీ ఇచ్చేశాడు టీ సిరీస్ ఎండీ భూషణ్‌కుమార్. ఈ విషయంపై భూషణ్‌కుమార్ ఓ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇస్తూ.. స్పిరిట్ సినిమా పూజా కార్యక్రమం డిసెంబర్‌లో ఉండబోతుంది. సందీప్ రెడ్డి వంగా ప్రస్తుతం స్క్రిప్ట్ రైటింగ్‌తోపాటు మ్యూజిక్ డైరెక్టర్‌తో కలిసి పాటలు సిద్దం చేసే పనిలో ఉన్నాడు. స్పిరిట్ పూర్తిగా కాప్ డ్రామా నేపథ్యంలో ఉండబోతుంది. రెగ్యులర్ షూటింగ్ 2025 జనవరి నుంచి షురూ కానుంది. త్వరలోనే దీని గురించి ప్రకటిస్తాం. అంతేకాదు కేవలం 6 నెలల గ్యాప్‌లోనే స్పిరిట్ షూట్ పూర్తి చేస్తాం. 2026 ప్రథమార్థంలో విడుదల చేస్తామని క్లారిటీ ఇచ్చాడు. భూషణ్ కుమార్ కామెంట్స్ ప్రభాస్ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. స్పిరిట్‌లో పాపులర్ సౌత్ కొరియన్ యాక్టర్ మడాంగ్‌సియోక్ విలన్‌గా కనిపించబోతుండగా.. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ పాన్ ఆసియన్ మూవీని భారతీయ భాషలతోపాటు చైనీస్, కొరియన్ భాషలో విడుదల చేసేలా ప్లాన్ రెడీ చేసిందట సందీప్ రెడ్డి వంగా టీం. ఇక ప్రభాస్ కెరీర్‌లో తొలిసారి స్పిరిట్ సినిమా కోసం ఖాకీ డ్రెస్ వేసుకుంటుండటంతో ఎక్జయిటింగ్‌కు లోనవుతున్నారు అభిమానులు. ఈ మూవీని సందీప్‌రెడ్డి వంగాతో కలిసి టి సిరీస్ అధినేత భూషణ్‌కుమార్ స్పిరిట్ నిర్మిస్తున్నారు.

# కంగువా స్పెషల్ షోకు సర్కార్ అనుమతి



కబురు సినిమా నవంబర్ 13..

దర్శకుడు సిరుత్తై శివ - హీరో సూర్య కాంబినేషన్‌లో రూపొందిన 'కంగువా' చిత్రం ఈ నెల 14వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానున్న నేపథ్యంలో అదనపు ఆట (స్పెషల్ షో)కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రోజూ ప్రదర్శించే నాలుగు ఆటలతో పాటు అదనంగా మరో ఆట వేసేందుకు అంగీకారం తెలిపింది. అయితే, తొలి షో ఉదయం 9 గంటలకు, చివరి ఆట అర్ధరాత్రి 2 గంటల్లోపు ప్రదర్శించుకోవచ్చని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ జ్ఞానవేల్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రాన్ని తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ సహా ఏకంగా పదికిపైగా భాషల్లో విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్పెషల్ షో ప్రదర్శనకు అనుమతివ్వాలంటూ నిర్మాణ సంస్థ చేసిన విజ్ఞప్తికి తమిళ నాడు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, ఒక్క రోజు మాత్రమే అదనపు ఆట ప్రదర్శించుకునేందుకు అనుమతిచ్చింది. ఇటీవల ఏ సినిమాకు కూడా తమిళనాడు ప్రభుత్వం అదనపు షోలకు అనుమతి ఇవ్వలేదు. ఒక థియేటర్‌లో బెనిఫిట్ షో జరిగిన యాక్సిడెంట్ తర్వాత, తమిళనాడు ప్రభుత్వం అదనపు షోలకు అనుమతి నిరాకరిస్తూ వస్తోంది. పెద్ద హీరోలు రజనీకాంత్, కమల్ హాసన్, విజయ్ వంటి వారి సినిమాలకు కూడా అదనపు షోలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఇంతకు ముందు వచ్చిన విజయ్ 'ది గోట్' సినిమాకు మాత్రం ఉదయం 9 గంటల ఆటలకు అనుమతి ఇచ్చారు. ఇప్పుడు సూర్య సినిమాకు ఉదయం 9 గంటల ఆటతో పాటు రాత్రి 2 గంటల లోపు మరో ఆటను ప్రదర్శించుకునేలా అనుమతి ఇవ్వడం విశేషం. అయితే, అనుమతి ఇచ్చినప్పటికీ అది ఒక్క రోజుకే పరిమితం చేయడం గమనార్హం. అలాగే ఎర్లీ మార్నింగ్ షోలకు కూడా ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఇదిలా ఉంటే, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తెలంగాణ రాష్ట్రాల్లో మాత్రం 'కంగువా' తొలి ఆట తెల్లవారు జామున 4 గంటలకే ప్రదర్శించనున్నారు. తమిళనాడులో మాత్రం ఇలాంటి అనుమతి లభించలేదు. ఈ ఒక్కరోజు అనుమతి ఇవ్వడానికి కూడా కారణం విజయ్ పెట్టిన పార్టీనే అని తెలుస్తోంది. ప్రభుత్వాలు సరిగా పనిచేయడం లేదని, అందుకే తను పార్టీ పెట్టాల్సి వస్తుందనేలా విజయ్ చేసిన కామెంట్స్‌తో.. ఇకపై సినిమాల విషయంలో, అందులోనూ స్టార్ హీరోల సినిమాల విషయంలో ప్రభుత్వం కొన్ని నిబంధనలను సడలించే ప్రయత్నం చేస్తోంది. సూర్య 'కంగువా' సినిమాతో ఆ సడలింపులు మొదలయ్యాయి.

## ఎన్టీఆర్, ప్రశాంత్‌నీల్ ప్రాజెక్టులో కాంతర నటుడు



కబురు సినిమా నవంబర్ 13..

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కన్నడ స్టార్ దర్శకుడు కేజీఎఫ్, సలార్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. రానున్న ఈ ప్రాజెక్ట్ రీసెంట్‌గా లాంఛ్ అవ్వగా.. డిసెంబర్‌లో షూటింగ్ స్టార్ట్ చేయనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక న్యూస్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్‌లో మరో స్టార్ నటుడు నటించనున్నట్లు తెలుస్తుంది. కాంతారతో పాన్ ఇండియా వైడ్ గుర్తింపు తెచ్చుకున్న రిషబ్ శెట్టి ఈ సినిమాలో నటిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు రిషబ్‌తో పాటు ప్రశాంత్ నీల్ కజిన్. కన్నడ రోరింగ్ స్టార్ శ్రీ మురళిని కూడా ఈ మూవీకి అనుకుంటున్నట్లు సమాచారం. కాగా.. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ భారీ బడ్జెట్‌తో నిర్మించబోతుండగా.. జనవరి 09 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. తారక్ ప్రస్తుతం వార్ 2 సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. వార్ 2 షూటింగ్ అనంతరం ప్రశాంత్ నీల్ సెట్స్‌లో జాయిన్ అవ్వనున్నాడు. మరోవైపు ప్రశాంత్ నీల్ కూడా సలార్ 2 ప్రాజెక్ట్‌ను రీసెంట్‌గా మొదలుపెట్టాడు.

## లేడీ సింగమ్ వచ్చి తీరుతుంది

కబురు సినిమా నవంబర్ 13..

బాలీవుడ్ అగ్ర దర్శకుడు రోహిత్ శెట్టి కాప్ యూనివర్స్‌లో పోలీసు పాత్రలకు ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఆయన తెరకెక్కించిన 'సింగమ్ అగైన్'లో ప్రముఖ కథానాయిక దీపికా పదుకొణెని డి.సి.పి శక్తి శెట్టిగా అతిథి పాత్రలో చూపించారు. కానీ లేడీ సింగమ్‌తో పూర్తిస్థాయి నాయికా ప్రాధాన్య చిత్రం చేయాలని రోహిత్ ఆలోచన. కానీ అది పట్టాలెక్కడం లేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రోహిత్ ఈ విషయం పై స్పష్టతనిచ్చారు. "దీపిక పదుకొణెతో లేడీ సింగమ్ తరహా సినిమా కచ్చితంగా ఉంటుంది. నా మనసులో ఆ కథకు సంబంధించిన బలమైన ఆలోచన ఉంది. కానీ దాన్ని స్క్రిప్ట్‌గా మార్చడానికే కుదర లేదు. ఏది ఏమైనా లేడీ సింగమ్ సినిమా అయితే కచ్చితంగా ఉంటుంది"అని చెప్పారు.



## ఫస్టాఫ్ అద్భుతం.. సెకండాఫ్ అంతకు మించి ఉంటుంది: రష్మిక



కబురు సినిమా నవంబర్ 13..

బాక్సాఫీస్ వద్ద 'పుష్ప' రూల్‌కు సమయం దగ్గరవుతోంది. దాదాపు 21 రోజుల్లో 'పుష్ప ది రూల్' విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే 'పుష్ప 2' షూట్‌కు సంబంధించి నటి రష్మిక ఆసక్తికర అప్‌డేట్ ఇచ్చారు. చిత్రీకరణ ఆద్యంతం చాలా సరదా జరిగిందని చెప్పిన ఆమె.. షూట్ చివరి దశకు చేరుకుందని తెలిపారు. డబ్బింగ్ పనులు జరుగుతున్నాయని చెప్పారు. డబ్బింగ్ స్టూడియోలో దిగిన ఫొటోని షేర్ చేశారు.

"ఫన్, గేమ్స్ ఇక పూర్తయ్యాయి. పనిలో బిజీ అయ్యా..! 'పుష్ప ది రూల్' చిత్రీకరణ దాదాపు పూర్తి అయింది. ఫస్టాఫ్ డబ్బింగ్ పనులు కూడా పూర్తి చేశా. సెకండాఫ్ కోసం డబ్బింగ్ చెబుతున్నా. మై గాడ్.. ఫస్టాఫ్ అద్భుతంగా ఉంది. సెకండాఫ్ అంతకు మించి ఉంటుంది. మాటల్లో చెప్పలేకపోతున్నా. మీరు తప్పకుండా మైండ్ బ్లోయింగ్ అనుభూతిని పొందనున్నారు. ఈ చిత్రాన్ని మీకు చూపించేందుకు ఆతృతగా ఎదురుచూస్తున్నా. షూట్ పూర్తి అవుతున్నందుకు బాధగా ఉంది" అని రష్మిక చెప్పారు.2021లో విడుదలైన 'పుష్ప ది రైజ్'కు కొనసాగింపుగా ఇది సిద్ధమవుతోన్న విషయం తెలిసిందే. అల్లు అర్జున్ - సుకుమార్ కాంబినేషన్‌లో ఇది తెరకెక్కుతోంది. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై ఇది నిర్మితమవుతోంది. ఎర్ర చందనం స్మగ్లింగ్ నేపథ్యంలో రానున్న ఈ సినిమాలో పుష్పరాజ్‌గా అల్లు అర్జున్, శ్రీవల్లిగా రష్మిక కనిపించనున్నారు. పార్ట్ 1లో ప్రేమికులుగా వీరిద్దరూ కనిపించారు. 'పుష్ప 2'లో భార్యాభర్తలుగా కనిపించనున్నారు. గత చిత్రంలో స్పెషల్ సాంగ్ కోసం సమంత కనిపించగా.. సీక్వెల్‌లో ఐటమ్ సాంగ్‌కు శ్రీలీల డ్యాన్స్ చేయనున్నారు. ఫైనల్ కట్ పూర్తైందని దాదాపు మూడు గంటల నిడివి ఉందని సమాచారం. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచేశాయి. ప్రపంచవ్యాప్తంగా 11,500 స్క్రీన్స్‌లో విడుదల చేయనున్నట్లు ఇప్పటికే టీమ్ ప్రకటించింది. ఇండియాలో 6,500.. ఓవర్సీస్‌లో 5,000 స్క్రీన్స్‌లో దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com